RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
నిజం మా నైజం
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH
www.vasthavatelangana.com
ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 163 బుధవారం, అక్టోబర్ 15 2025, పేజీలు - 8 వెల : 3/-




# విశాఖ గూగుల్ ఏఐ హబ్

## భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు బలం


ఎక్స్‌లో గూగుల్ అండ్ ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్

**అమరావతి, అక్టోబరు14:** డైనమిక్ సిటీ విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్‌ను లాంఛ్ చేయడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీహర్షం వ్యక్తం చేశారు. అన్ని కోణాల నుంచి వచ్చిన ఈ పెట్టుబడిలో గెగావాట్ - స్కేల్ డేటా సెంటర్‌ల రూపంలో మౌలిక సదుపాయాలు వికసిత్ భారత్‌కి దోహదం చేస్తాయని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ట్వీట్ చేశారు. సాంకేతికతను ప్రజలందరికీ అందుబాటులోకి తేవడంలో విశాఖపట్నంలోని గూగుల్ ఏఐ హబ్ చాలా శక్తివంతంగా పనిచేస్తోందని అభివర్ణించారు. గూగుల్ ముందడుగు అందరికీ ఏఐ అనే నినాదానికి ఊతం ఇస్తోందని ఉద్ఘాటించారు. భారత పౌరులకు కటిగ్ ఎడ్జి టూల్స్ అందించడంలో ఎంతో ఉపకరిస్తోందని వివరించారు. మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థకి సహకరించడంతోపాటు సాంకేతికతలో ప్రపంచంలో భారత్‌ని బలంగా నిలుపుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.ఏఐ హబ్ ఒక ల్యాండ్ మార్క్: గూగుల్ సీఈవో సుందర్ పిచ్చాయ్‌మరోవైపు.. ఏపీలో ఏఐ హబ్, డేటా సెంటర్ ఏర్పాటుపై అంతర్జాతీయంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్వీట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమో దీతో మాట్లాడటం ఎం తో గొప్పగా ఉందని చెప్పుకొచ్చారు. మొట్టమొదటి గూగుల్ ఏఐ హబ్‌ని విశాఖ పట్నంలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా తమ ప్రణాళికలు తెలియజేశానని పేర్కొన్నారు సుందర్ పిచాయ్.ఏఐ హబ్ ఈ రంగంలో ఒక ల్యాండ్ మార్క్ అభివృద్ధిగా మారుతోం దని ఉద్ఘాటించారు. ఈ హబ్‌లో గెగావాట్ - స్కేల్ కంప్యూట్ కెపాసిటీ, నూతన అంతర్జాతీయ సబ్ సీ గేట్ వే ఉన్నాయని వివరించారు. అతిపెద్ద విద్యుత్ ఆధారిత మౌలిక సదుపాయలు ఉండనున్నాయని వెల్లడించారు. తమ మెరుగైన సాంకేతికతను భారతీయ పెట్టుబడుదారులకు, ప్రజలకు అందించే కార్యక్రమం ఇదని అభివర్ణించారు. దేశం మొత్తం ఏఐని మరింత వేగవంతం చేయడంలో.. మరిన్ని పరిశోధనలకు ఇది ఆస్కారం ఇస్తోందని గూగుల్ సీఈవో సుందర్ పిచ్చాయ్ పేర్కొన్నారు.

# మాది న్యాయబద్ధమైన కోరిక

## 42శాతం రిజర్వేషన్‌పై పీసీసీ చీఫ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 14:** తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42% రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. 42% కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల జీవితాలు బాగుపరచాల ని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో ముందుకు వెళ్లామని చెప్పారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు.పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరఫున ఎస్ఎల్పీ దాఖలు చేశామని. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి (ఈనెల 16) కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతే అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42% రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళున్నామని. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్ గౌడ్ ఈరోజు (మంగళవారం) భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## డిసెంబర్ 14న ఏపీపీ రాత పరీక్ష : టీఎస్ఎల్పీఆర్బీ




**హైదరాబాద్:** తెలంగాణ ప్రాసిక్యూషన్ సర్వీస్‌లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) పోస్టుల భర్తీ కోసం డిసెంబర్ 14న రాత పరీక్ష నిర్వహించనున్నట్టు టీఎస్ ఎల్‌పీఆర్బీ వెల్లడించింది. 118 పోస్టులకు దరఖాస్తుల స్వీ కరణ ఈ నెల 11తో ముగియడంతో పరీక్ష తేదీని ప్రకటించారు.పేపర్-1 ఆబ్జెక్టివ్ విధాన ంలో 200 మార్కులకు ఉదయం 10గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహిం చనుండగా, అదేరోజు మధ్యా హ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు డిస్క్రిప్టివ్ విధానంలో 200 మార్కులకు రెండో పేపర్ పరీక్ష నిర్వహించున్నారు.

# మాగంటి సునీతకు బీ ఫామ్ అందజేసిన బీఆర్ఎస్ అధినేత



**హైదరాబాద్, అక్టోబరు14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కు ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (మంగళవారం) బీఫాం అందజేశారు. ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ.40లక్షల చెక్కును అందజేశారు గులాబీ బాస్. ఈరోజు ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్‌లో మాగంటి సునీత కుటుంబ సభ్యులతో వెళ్లి కలిశారు.అనంతరం గులాబీ బాస్‌తో పలు కీలక అంశాలపై చర్చించారు మాగంటి సునీత. ఈ సందర్భంగా సునీత గెలవాలని ఆకాంక్షించారు కేసీఆర్. అయితే,(బుధవారం) సాదాసీదాగా నామినేషన్ దాఖలు చేయనున్నారు మాగంటి సునీత. ఈనెల 19వ తేదీన భారీ ర్యాలీతో రెండో సెట్ నామినేషన్ వేయనున్నారు మాగంటి సునీత.కాగా, ఇప్పటికే మాగంటి సునీతకి మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీశ్‌రావుప్రచారం చేస్తున్నారు. కాగా, 2023 ఎన్నికలో బీఆర్ఎస్ తరఫున జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్ గెలుపొందారు. అనారోగ్య కారణాలతో గోపీనాథ్ మృతిచెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో గోపీనాథ్ భార్య మాగంటి సునీతకి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. ఆమె గెలుపు కోసం గులాబీ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నాయి.

# జూబ్లీహిల్స్‌లో బీజేపీ ఎన్ని ఓట్లతో ఓడిపోతుంది



**హైదరాబాద్:**గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి బీజేపీ నేతలపై సంచలన వ్యాఖ్య లు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ తీవ్ర విమర్శలు గుప్పి ంచారు. ఈసారి జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీజేపీ ఎన్ని ఓట్లతో ఓడిపోతుందని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారా లేక కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారా అంటూ నెటిజన్లు ప్రశ్ని స్తున్నారని కిషన్ రెడ్డిని ఉద్దేశించి. రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నారు. ప్రస్తు తం తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయంగా కాకరేపుతోంది. మాగంటి గోపీనాథ్ ఆకస్మి క మరణంతో జూబ్లీహిల్స్ బైపోల్స్ రాగా.. సిట్టింగ్ టికెట్‌ను బీఆర్ఎస్ పార్టీ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ.. యువ నేత నవీన్ యాదవ్‌కు అవకాశం కల్పించింది. అయితే బీజేపీ మాత్రం ఇంకా తమ అభ్యర్థిని ఫైనల్ చేయలేదు. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల పర్వం మొదలైనా కమలం పార్టీ మాత్రం అభ్యర్థిని ప్రకటించకపోవడంతో.. ఆ పార్టీ వర్గాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలోనే గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ బహిష్కృత నేత రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలకు తెరతీశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. కాషాయపార్టీ పెద్దలపై తీవ్ర విమర్శలు చేశారుముఖ్యంగా బీజేపీ సీనియర్ నేత, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని టార్గెట్‌గా చేస్తూ రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలతోపాటు మొత్తం తెలంగాణ సమాజం మిమ్మల్ని అడుగుతున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారా లేక కాంగ్రెస్‌ని గెలిపిస్తారా అనే ప్రశ్నలు ప్రజల నుంచి సోషల్ మీడియా వేదికగా వస్తున్నాయని రాజాసింగ్.. కిషన్ రెడ్డిని ఎద్దేవా చేశారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుందని తెలిపిన రాజాసింగ్.. దానికి ఎంపీగా కిషన్ రెడ్డి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే కిషన్ రెడ్డి గౌరవం ప్రమాదంలో ఉందని.. ఈ ఎన్నికల్లో బీజేపీ భారీ ఓట్ల తేడాతో ఓడిపోతే.. కేంద్ర పెద్దల ముందు మీ ముఖాన్ని ఎలా చూపిస్తారని.. కొద్దిగా ఆలోచించారా అంటూ ఘాటుగానే కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు.

# ముగ్గురు కాళేశ్వరం ఇంజినీర్లపై విజిలెన్స్ కొరడా

### - రూ. 400 కోట్ల ఆస్తులు నిషేధిత జాబితాలోకి



**హైదరాబాద్:** ఆదాయానికి మించిన ఆస్తుల కూడబెట్టారని ముగ్గురు ప్రభుత్వం ఇంజినీర్లు తీవ్ర ఆరో పణలు ఎదు ర్కొంటున్నారు. ఇటీవల గజ్వేల్ ఈఎన్‌సీ, కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్ ఎండీగా పనిచేసిన భూ క్యా హరిరాం, ఎగ్జిక్యూటివ్ ఇంజిరీన్ నూనె శ్రీధర్, మాజీ ఈఎన్సీ మురళీధర్ ఇళ్లల్లో ఏసీబీ దాడు లు చేసింది. ఈ దాడుల్లో కళ్లు చెదిరే అక్రమాస్తులు బయటపడిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఇంజినీర్లకు విజిలెన్స్ శాఖ షాక్ ఇచ్చింది. వీరికి సంబంధించిన ఆస్తులను నిషేధిత జాబితాలోకి చేరింది. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ దాదాపు రూ. 400 కోట్లకు పైగా ఉంటు ందని తెలు స్తోంది. అక్రమాస్తుల కేసులో వీరు బెయిల్‌పై ఉన్నారు. అయితే కోర్టులో ఈ కేసు తేలే వరకు. నిషే ధిత జాబితాలో ఉన్న ఆస్తుల విషయంలో ఎలాంటి క్రయవిక్రయాలు జరపకూడదు. ఈ ఇంజినీర్ల అవినీతి ఆస్తుల చిట్టాతో ఏసీబీ డైరెక్టర్ నీటి పారుదల శాఖకు లేఖ రాశారు. దీంతో వారి అక్రమ ఆస్తులను అటాచ్ చేయాలని. నీటి పారుదల శాఖ ముఖ్యకార్య దర్శి రాహుల్ బొజ్జా సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. దీనికి విజిలెన్స్ కమిషన్ సమ్మతించింది.బినామీ పేర్ల మీద అక్ర మాస్తులు.నీటి పారుదల శాఖలో ఎగ్జిక్యూ టివ్ ఇంజినీర్‌గా పనిచేసిన నూనె శ్రీధర్ ఇళ్లు, బంధు వుల ఇళ్లపై గతంలో ఏసీబీ దాడులు చేసింది. ఈ దాడుల్లో కళ్లు చెదిరే అక్రమాస్తులు బ యట బడ్డాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న శ్రీధర్ ఆస్తులతో దాడులు నిర్వహించింది. శ్రీధ ర్, ఆయన భార్య, కుమారుడు, కుమార్తె, బినామీల పేరు మీద మొత్తం రూ.110 కోట్లకుపైగా ఆస్తు లను కూడబెట్టినట్లుగా ఏసీబీ అధికారులు గుర్తిం చారు. అనంతరం అవినీతి నిరోధక శాఖ నూనె శ్రీధర్‌పై కేసు నమోదు చేసింది. అనంతరం ఆయన జూన్‌లో అరెస్టయ్యారు. ప్రాజెక్టుల రీడిజైనింగ్ తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో చీఫ్ ఇంజినీరుగా కీలక బాధ్యతలు నిర్వహి ంచారు భూ క్యా హరిరాం. ఈయనను కూడా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో.2025 మేలో అవినీతి నిరో ధక శాఖ అరెస్టు చేసింది. అప్పటికి హరిరాం గజ్వేల్ ఈఎన్సీగా, కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి నిధులు సమకూర్చిన.. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఎండీగా ఉన్నారు. అరెస్టు తర్వాత ఆయన్ను నీటిపారుదల శాఖ సస్పెండ్ చేసింది.రూ. 100 కోట్ల అక్రమా స్తులు మరోవైపు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి రిటైర్ అయిన చీటి మురళీధర్‌కు సంబంధించిన ఆస్తులపై జులైలో ఏసీబీ దాడులు నిర్వహించింది. ఆదాయానికి మించి ఆస్తులను అక్రం గా కూడబెట్టినట్లు గుర్తించింది. అనంతరం కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్టు చేసింది. అక్రమాస్తుల విలువ బహిరంగా మార్కెట్‌లో దాదాపు రూ. 100 కోట్లు ఉంటుందని అంచానా.

# వికసిత్ భారత్‌కు విశాఖ గూగుల్ డేటా సెంటర్ గొప్ప ముందడుగు



**అమరావతి, అక్టోబరు14:** గమ్యస్థానం నుంచి 'విక్షిత్ భారత్'కు మార్గం ఇప్పుడు సుగమం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నం 15 బిలియన్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను భారతదేశపు మొట్టమొదటి ఏఐ నగరాన్ని పొందడం గొప్ప ముందడుగని అభివర్ణించారు. ఈ చొరవ అందరికీ ఏఐ శక్తి నిజంగా అందరికీ తెలుస్తుందని ఉద్ఘాటించారు.సాంకేతికతను ప్రజలందరికీ అందుబాటులోకి తేవడంలో విశాఖపట్నంలోని గూగుల్ ఏఐ హబ్ చాలా శక్తివంతంగా పనిచేస్తోందని అభివర్ణి ంచారు. గూగుల్ ముందడుగు అందరికీ ఏఐ అనే నినాదానికి ఊతం ఇస్తోందని ఉద్ఘాటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు పవన్ కల్యాణ్.యువత, రైతులు, వైద్యులు, మత్స్యకారులు, మహిళలు విద్యార్థుల జీవితాలను ఏఐ ప్రభావితం చేస్తుందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విక్షిత్ భారత్ కోసం నిరంతరాయంగా చేస్తున్న కృషి. భారత పౌరులకు కటిగ్ ఎడ్జి టూల్స్ అందించడంలో ఎంతో ఉపకరిస్తోందని వివరించారు. మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థకి సహకరించడంతోపాటు సాంకే తికతలో ప్రపంచంలో భారత్‌ని బలంగా నిలుపుతోందని ప్రధా నమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.ఏఐ హబ్ ఒక ల్యాండ్ మార్క్: గూగుల్ సీఈవో సుందర్ పిచ్చాయ్‌మరోవైపు.. ఈ హబ్‌లో గెగావాట్ - స్కేల్ కంప్యూట్ కెపాసిటీ, నూతన అంతర్జాతీయ సబ్ సీ గేట్ వే ఉన్నాయని వివరించారు. అతిపెద్ద విద్యుత్ ఆధారిత మౌలిక సదుపాయలు ఉండనున్నాయని వెల్లడించారు. ఆయన దార్శనికత సృష్టించిన ప్రపంచ విశ్వాసం ప్రత్యక్ష ఫలితం ఇదని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్, నాలుగు దశాబ్దాల దార్శనిక అనుభవానికి స్పష్టమైన నిదర్శనమని ప్రశంసించారు.భారత్‌లో ఏఐ హబ్‌ను నిర్మించడానికి ప్రతి పౌరుడి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఈ సాంకేతికతను ఉపయోగించుకోవడానికి ఇది మన సమష్టి క్షణమని తెలిపారు. ప్రభుత్వంతో పాటు, ఈ కొత్త పురోగతి యుగానికి మనమందరం అవసరమని వివరించారు. యువత ఆవిష్కరణలు చేయడం, పరిశోధన చేయడం, పరిశ్రమ స్థాయిని పెంచడం ద్వారా అందరం కలిసి మన భవిష్యత్తును సరికొత్తగా నిర్మించుకుందామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# 71 మంది అభ్యర్థులతో బీజేపీ తొలి జాబితా విడుదల




**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి ఊపందుకుంటోంది. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల జాబితాలను విడుదల చేస్తున్నాయి. భారతీయ జనాతా పార్టీ 71 మంది అభ్యర్థులతో తొలి జాబితాను మంగళవారంనాడు ప్రకటించింది. ఈ జాబితాలో ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా పేర్లు చోటుచేసుకున్నాయి. ఎన్డీయే కూటమిలో భాగంగా 101 స్థానాల్లో బీజేపీ ఈసారి పోటీ తారాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సామ్రాట్ చౌదరి పోటీ చేయనుం డగా, లఖిసరాయ్ నుంచి విజయ్ సిన్హా పోటీ చేయనున్నారు. లఖిసరాయ్ నియోజకవర్గానికి నాలుగుసార్లు విజయ్ సిన్హా ప్రాతినిధ్యం వహించారు. 2005, 2010, 2015, 2020లో ఆయన వరుసగా గెలుస్తూ వచ్చారు.పలువురికి టెక్కెట్లు నిరాకరణబిహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిషోర్ యాదవ్ పేరు అభ్యర్థుల జాబితాలో చోటు చేసుకోలేదు. పాటలీపుత్ర నుంచి లోక్‌సభ ఎన్నికల్లో ఇటీవల ఓడిపోయిన రామకృపాల్ యాదవ్‌కు కూడా టిక్కెట్ దక్కలేదు. ఎన్నికల్లో పోటీ చేయడం లేదంటూ రెండ్రోజుల క్రితం ప్రకటించిన అరుణ్ సిన్హాకు కూడా టిక్కెట్ కేన్సిల్ చేశారు. 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# బీసీ రిజర్వేషన్ల సాధన కోసం 18న తెలంగాణ బందుకు పోరాడాలి

**-జిల్లా ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్.**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం 42%బీసీ రిజర్వేషన్స్ 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులకు మరి యు కుల సంఘాల నాయకులకు వివిధ రాజకీయ పార్టీ నాయకులందరూ మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చినలింగ్ మల్లికార్జున గౌడ్ ఆరోపించారు.42% శాతం రిజర్వేషన్ ఇవ్వని ఎడల రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేపడతామని అలాగే 42%శాతం రిజర్వేషన్స్ అడ్డుకో వాలని చూస్తే ఖాబ్దర్ అలాగే రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో అఖిలపక్ష నాయకులు అందరూ కలిసి రావాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఒకతాటిపై ఉండాలని డిమాండ్ చేశారు.

## బాణాసంచా దుకాణాలు పెట్టేవారు ముందుగా పోలీస్ వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు పెట్టుకోవాలి

**- శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి పట్టణములో, మండలంలోని గ్రామాలలో, మున్సిపాలిటీ పరిధిలో బాణాశాంత్య దుకాణాలు దీపావళి సందర్భంగా పెట్టుకునేవారు తప్పనిసరిగా పోలీస్ వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు పెట్టుకోవాలని శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేని బాణాసంచా దుకాణాలు ఉంటే వాటిని తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. బాణాసంచా దుకాణాలు పెట్టుకునే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నీరు, ఇసుక తదితర సామాగ్రి తమ దుకాణాల పక్కన పెట్టుకోవాలని సూచించారు.

## బీరంగూడలో ముదిరాజ్ మహిళా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్







**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డినియోజకవర్గంలోని ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. తండ్రి జ్ఞాపకార్థం భవనాన్ని నిర్మించడం పట్ల నరసింహ గౌడ్ ని ఆయన అభినందించారు.

## ఈ రోజు పుస్తక ఆవిష్కరణ స్వరాజ్యం ,స్థితప్రజ్ఞత , ఫాసిజం భహు రుపకాలు

**- రచయిత రామిశెట్టి రోశయ్య**




**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు సతాధిక నవ యువకులు రామిశెట్టి రోశయ్య రచించిన "స్వరాజ్యం స్థితప్రజ్ఞ్యత" కథలు "ఫాసిజం బహురూపాలు" కవితల పుస్తకాలు 15 /10/ 2025 సాయంత్రం ఐదు గంటలకు కమలానగర్ ఆఫీస్ పైన హాలులో నిర్వహించబడుతుంది. ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు బండారు రవికుమార్ ఆవిష్కరణ చేస్తారు. అతిథులుగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు , రామిశెట్టి రోశయ్య మనవడు రామిశెట్టి చైతన్య ప్రసంగిస్తారు. సీనియర్ రచయిత పి జ్యోతి పుస్తక పరిచయం చేస్తారు. కావున అందరూ కుటుంబ సమేతంగా హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు..

# మీ అందరి బలమే విజయానికి శ్రీకారం











**వాస్తవ తెలంగాణ ప్రతినిధి మల్లికార్జున్ :**

యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ -బ్లాక్ లో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ గారు స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు వెళ్ళి ప్రచారం నిర్వచించారు. మీ అందరి బలమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి శ్రీకారం అని, మీరంతా కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.మీ గెలుపులో మేము కూడా భాగస్వామ్యం అవుతామని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ గారి సతీమణి అయేషా గారు, సీతా ఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ గారు ప్రచారంలో పాల్గొ న్నారు.అంతకుముందు స్థానిక ఆంజనేయ స్వామి వారిని దర్శిం చుకుని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ రాజుకుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు నీలం సంతోష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ నర్సింగ్ దాస్, స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ను కలిసిన గోపీనాథ్ సునీత







**వాస్తవ తెలంగాణ** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, గౌరవనీయులు కేసీఆర్ గారి చేతులమీదుగా బీఫాం తో పాటు 40 లక్షలు అందుకున్న జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్ గారు

# నాగారం,దమ్మాయిగూడ కమిషనర్లు మౌనం వీడాలి మౌలిక వసతులు కల్పించాలి

**- నాగారం,దమ్మాయిగుడా మెయిన్ రోడ్డు పై పరిష్కారం ఏంటీ**

**- పత్రిక పరంగా.,సోషల్ మీడియా వేదికగా ప్రజలు ప్రశ్నించినా స్పందించరా. నాగారం జాక్,ప్రతినిధులు,జయకుమార్, గంద్ర కమలాకర్**









**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా నాగారం,దమ్మాయిగూడ మెయిన్ రోడ్డు పై ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు. మౌలిక సదుపాయాలలో రోడ్డు రవాణా ఒకటి . కానీ ఈ రెండు మున్సిపాలిటీ కమిషనర్లు రోడ్డు విషయం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు అని వాపోతున్నారు. నాగారం,దమ్మాయిగూడ మున్సిపాలిటీలలో జనాభా పరంగా, ఆర్థికంగా అభివృద్ధి పరంగా ముందుంది.రాకపోకలు తో ఈ రోడ్డు ఎప్పుడూ రద్దీ ఎక్కువగా ఉంటుంది.హాస్పిటల్, స్కూల్స్, చిన్నా ,చితకా వ్యాపారస్తులతో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ప్రత్యేకమైన మున్సిపాలిటీలు ఈ నాగారం,దమ్మాయిగుడా., వాణిజ్య, రెవెన్యూ పరంగా ముందున్నా ఈ మున్సిపాలిటీ లకు ఈ ముఖ్యమైన మెయిన్ రోడ్డు లో గతుకులు,అతుకులు, రోడ్డు మధ్యలో గుంతలతో ప్రమాదకరంగా నాగారం, దమ్మాయిగూడ మెయిన్ రోడ్డు మారింది.అదమరిచి డ్రైవింగ్ చేస్తే, ద్విచక్ర వాహనాలు దారులు ప్రమాదల బారినా పడటం ఖాయమని ప్రజలు భయాందోళనలో ఉన్నారు. ఇప్పటికైనా ఈ రెండు మున్సిపాలిటీ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధా చూపి ఈ మెయిన్ రోడ్డు పూర్తిగానైనా లేదా ప్యాచ్ వర్క్ వరకూ అయినా వేసి ఈ రెండూ మున్సిపాలిటీ ప్రజలకు రోడ్డు సౌకర్యం సులభతరంగా ఉండేలా తార్ కానీ బీటీ రోడ్డు వేయించాలని కోరుతున్నారు.

# మంబాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మరియు నాయకులు గ్రామస్థులు**







**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై, అమ్మవారి దర్శనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో దేవాలయాలు ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తాయని, బోనాల పండుగలు మన సాంప్రదాయ సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. గ్రామ యువకులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏడాది మరింత వైభవంగా జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, దయానంద్, సదానంద రెడ్డి, చాకలి ప్రకాష్, దయానంద్ సత్యనారాయణ, లక్ష్మణ్, రాజు, యాదగిరి,ప్రకాష్ యువకులు, సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక భక్తులు భారీగా పాల్గొన్నారు.

## టిజిపీఎస్సి గ్రూప్-1 ఫలితాల్లో డిజిపి గా ఎన్నికైన దీరావత్ సబిత నాయక్

**- సన్మానించినా విఠల్ నాయక్**



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులుమేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ టిజిపీఎస్సి గ్రూప్-1 ఫలితాల్లో డిజిపి గా ఎన్నికైన కుమారి దీరావత్ సభిత నాయక్ కి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. దిరావత్ సభిత నాయక్ సోదరి నాయక్ కావడం విశేషం.ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ- కాప్రా సర్కిల్ చక్రిపురం నివాసులు అయిన సోదరి కు.దిరావత్ సభిత నాయక్ టి జి పీ ఎస్ సి ఫలితాల్లో మెరుగైన ర్యాంకు సాధించి డిప్యూటీ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ పదవి చేపట్టబోతున్నందుకు వారిని అభినందిస్తున్ననన్నారు. బాల్యం నుండి చదువుపై మక్కువతో ఉన్నత పదవి సాధించాలనే తపనతో కష్టపడి చదవి, తాను అనుకున్న పదవినలంకరిస్తూ తల్లిదండ్రుల కలలు నెరవేర్చనున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నానన్నారు. దిరావత్ సభిత నాయక్ ని కాప్రా పట్టణ యువతకు స్ఫూర్తినందించారని, యువత వారిని ఆదర్శంగా తీసుకొని శ్రద్ధగా చదివి ప్రభుత్వ ఉన్నత పదవులలకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు చందర్ నాయక్,మణి బాయి, పద్మ, వర్షా నాయక్, భావికా నాయక్ పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**







మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి నగర్, చక్రిపురం, రామ కృష్ణ నగర్, డబుల్ బెడ్ రూం, లక్ష్మి నగర్, డీసీ కాలనీ, చర్చి కాలనీ, పెద్ద చర్లపల్లి, శ్రీ సాయి గణేష్ నగర్, ఈసీ నగర్, బి ఎన్ రెడ్డి కాలనీ లో మంజూరు ఐన పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రథమ ధ్యేయం బొంతు శ్రీదేవి యాదవ్ కార్పొరేటర్

**- చక్రిపురం లో - పనుల ప్రారంభం**





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్‌లోని చక్రిపురం కాలనీ లో ఈ రోజు 260 మీటర్ల పొడవున ఉన్న డ్రైనేజ్ యు జి డి పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ స్వయంగా అక్కడికి వెళ్లి పనులను పరిశీలించారు.స్థానికులతో మాట్లాడుతూ, ఈ పనులు పూర్తయిన తర్వాత వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు

# గీతంలో నైతిక హ్యాకింగ్ పై నైపుణ్య శిక్షణ





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**

గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లోని కృత్రిమ మేధస్సు-డైటా సైన్స్ (ఏఐ%డ%డీఎస్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నైతిక హ్యాకింగ్ పై సాంకేతిక శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. గీతంలోని శిక్షణ, యోగ్యతాభివృద్ధి విభాగం ప్రోత్సహంతో, న్యూఢిల్లీలోని ఎడ్యు స్కిల్స్ సౌజన్యంతో, ఏఐ%డ%డీఎస్ విద్యార్థి విభాగం హ్యాక్ ఆఫ్స్ క్లబ్ సహకారంతో దీనిని నిర్వహిస్తున్నారు.కోర్ ఇంజనీరింగ్ డీన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల పర్యవేక్షణలో, ఏఐ%డ%డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వి. శిరీష నిర్వహణలో డాక్టర్ టి. శశివర్ధన్ ఈ మూడు రోజుల కార్యశాలను సమన్వయం చేస్తున్నారు. ఆచరణాత్మక నైపుణ్యాలు, సైబర్ భద్రత, నైతిక హ్యాకింగ్ పద్ధతులపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించి, వారిని సన్నద్ధం చేసే లక్ష్యంతో దీనిని నిర్వహిస్తున్నారు.

# డైసెల్ ల్యాబొరేటరీస్ ను సందర్శించిన గీతం విద్యార్థులు

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**

అనుభవపూర్వక అభ్యాసం, పరిశ్రమ సందర్శన కార్యక్రమాలలో భాగంగా, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్ పీ) ఎం.ఫార్మా, పరిశోధక విద్యార్థులు ప్రముఖ పరిశోధన ఆధారిత ఔషధ సంస్థ డైసెల్ లాబొరేటరీస్ ను సందర్శించారు.డైసెల్ చిరల్ టెక్నాలజీస్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ తల్లూరి గీతం విద్యార్థులను స్వాగతించగా, అధ్యాపకులు డాక్టర్ గటాడి శ్రీకాంత్, డాక్టర్ ప్రియా సింగ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్శనలో భాగంగా, విద్యార్థులు క్రోమాటోగ్రఫీ, స్పెక్ట్రోస్కోపీ, సూపర్ క్రిటికల్ ఫ్లూయిడ్ క్రోమాటోగ్రఫీ యూనిట్లతో సహా వివిధ విశ్లేషణాత్మక విభాగాలను పర్యటించారు. పరిశ్రమ నిపుణులు వారికి డేటా సమగ్రత, సిస్టమ్ అనుకూలత, నాణ్యత నిర్వహణ వ్యవస్థల గురించి వివరించారు. పారిశ్రామిక ప్రమాణాలు, ఉత్తమ పద్ధతులపై వారికి అవగాహన కల్పించారు. విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ, నాణ్యత నియంత్రణ, నియంత్రణలపై విద్యార్థులు లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.ఈ సందర్శన తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ-ప్రపంచ అనువర్తనాలతో సమర్థవంతంగా అనుసంధానించడమే గాక గీతం యొక్క ఫలిత-ఆధారిత విద్య (ఓబీఈ) ఫ్రేమ్ వర్క్ తో అనుసంధానించి, పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేసింది. ఇంత మంచి పర్యటనను ఏర్పాటు చేసినందుకు స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్, అధ్యాపకులు డాక్టర్ బి.దుర్గాప్రసాద్, డాక్టర్ పి.ప్రతీక్, డాక్టర్ సి.బప్పాదిత్య, డాక్టర్ గటాడి శ్రీకాంత్, డాక్టర్ ప్రియాసింగ్ లకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.






# చలో గౌలీగూడా

కాలేజీకి వెళ్లి వస్తున్నా, చదువుకుని నోట్స్ రాసుకుంటున్నా, చిన్నాయన పిల్లల్ని ఎత్తుకుని



ఆడించినా, నాయనమ్మతో అప్పుడప్పుడూ మార్నింగ్ షోలు చూస్తున్నా, సాయంత్రం పూట మొక్కలకు నీళ్లు పెట్టినా, చిన్నమ్మలతో కబుర్లు చెప్పినా.. ఏదో తెలియని దిగులు నాలో గూడు కట్టుకోసాగింది. అది ఎందుకో నాకు అప్పటికప్పుడు తెలియకపోయినా.. తరువాత అర్థమైంది. అదేమిటంటే నా ఈడు పిల్లలు లేకపోవడం వల్లనని.నిజానికి నాయనమ్మ వాళ్లింట్లో నన్ను బాగా చూసుకునేవారు. కానీ, నా ఆలోచనలు, మనోభావాలు పంచుకోవడానికి ఓ మంచి స్నేహితురాలు లేదు. సిటీలో అందరూ ఎందుకో కొన్ని పరిధుల వరకే ఉండేవారు తప్ప.. అది దాటి బయటికి వచ్చేవారు కాదనిపించేది. ఎవరు మాట్లాడినా హృదయపూర్వకంగా ఉండేవి కావు ఆ మాటలు. ఓ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికొచ్చేసరికి మా కజిన్ లక్ష్మి వచ్చి నా కోసం ఎదురుచూస్తోంది. "నాయనమ్మా! నేను రమను తీస్కపోతా! అమ్మ తీస్కరమ్మన్నది. రేపు, ఎల్లుండి సెలవులే గద!" అని నాయనమ్మను అడిగింది. ఆ సోమవారం ఏదో సెలవు కలిసొచ్చింది. "ఏమో! దానిష్టం.. మరి ఏదన్న రాసుకునేదో, చదువుకునేదో ఉన్నదో ఏమో! దాన్నే అడుగు!" అన్నది నాయనమ్మ. ఎందుకోగానీ నేను వెళ్లడం నాయనమ్మకు ఇష్టం లేదనిపించింది. మొత్తానికి నన్ను వెంటబెట్టుకుని గౌలిగూడలోని వాళ్లింటికి తీసుకెళ్లింది నేను అదివరకు సెలవుల్లో చాలాసార్లు అక్కతో కలిసి వాళ్లింటికి వెళ్లినా, ఈసారి ఎందుకో ప్రత్యేకంగా అనిపించింది. లక్ష్మీ వాళ్లమ్మ పద్మ చిన్నమ్మ (తన పూర్తిపేరు పద్మాసనీ దేవి)కి నేనంటే ఇష్టం. మా ఊరికి, మా అమ్మకు సంబంధించిన ఏవేవో ముచ్చట్లు నన్ను అడిగేది. అమ్మంటే కూడా తనకు బాగా ఇష్టం. సొంత అక్కలాగే చూసేది. నేను పొరపాటుగా కూడా నారాయణగూడా నాయనమ్మ వాళ్లింటి విషయాలు అక్కడ చెప్పేదాన్ని కాదు. ఇక్కడికొచ్చాక వీళ్లు అడిగినా కూడా.. 'ఉన్నరా.. అంటే ఉన్నరు! బాగున్నరా అంటే బాగున్నరు' అంతే! అది మా అమ్మ ట్రయినింగ్ మరి!లక్ష్మి, హైమక్క, గిరిజ, వాళ్ల అన్నయ్యలు ఆనందన్న, దేవన్న, పద్మ చిన్నమ్మ, లక్ష్మీ వాళ్ల అమ్మమ్మ రాజ్యలక్ష్మీ దేవి వీళ్లందరితో ఇల్లంతా సందడిగా ఉండేది. నేను వెళ్లగానే ఎక్కువగా కారం తిననని పద్మ చిన్నమ్మ నాకోసం పక్కనే ఉన్న గజానన్ స్వీట్ హౌస్ నుండి నమక్ పేడాలు, ఏదైనా స్వీటు తెప్పించేది. లక్ష్మీ వాళ్ల నాన్న (మా అమ్మకు మేనమామ కొడుకు) సగం రోజులు హైదరాబాద్‌లోనూ, మరో సగం రోజులు బమ్మెరలోనూ ఉండేవారు. వాళ్లింట్లో అందరూ ఒకే దగ్గర కూచొని నవ్వుకుంటూ మాట్లాడుతూ ఉంటే బావుండేది.

నేనూ, అక్కా ఇద్దరమే కదా! ఇట్లా చాలామంది ఉంటే ఎంత బాగుంటుంది? ముఖ్యంగా అన్నయ్యలుంటే ఇంకా బాగుంటుంది అనిపించేది. పద్మ చిన్నమ్మ నన్ను 'రామయ్యా' అని పిలిచేది ఎందుకో! ఆమె చేతికి ఎముకే లేదు అన్నట్లుగా.. మనుషులు నచ్చితే వాళ్లను నెత్తిన పెట్టుకునేది. వాళ్ల కోసం ఎంత ఖర్చయినా పెట్టేది. చాలా ప్రేమగా ఉండేది. ఆమె లావుగా ఉన్నా.. కళగా ఉన్న ముఖంతో బాగుండేది. వాళ్ల నాన్న రాజా లక్ష్మారావు జాగీర్దారు అప్పటికే చనిపోయారు. హైదరాబాద్‌లో వాళ్లకు చాలా ఆస్తులుండేవని చెప్పుకొనేవారు. వాళ్లింట్లో ఆ వైభవం, ఐశ్వర్యం కనిపించేవి. అయితే ఆ సౌకర్యాలను, విలాసాలను ఏకైక కూతురైన తను మాత్రమే అనుభవించకుండా అందరికీ పంచాలని చూసేది. కోపం, పంతం వస్తే కూడా అంతే తీవ్రంగా ఉండేది.తనకు కాళ్లు నొప్పులుగా ఉండేవేమో! కింద ఓ చాపేసుకుని పడుకుని.. "కాళ్లు తొక్కురా రామయ్యా!" అనేది. నేను కాళ్లు తొక్కుతూ పక్కనే ఉన్న ఇనుప బీరువాకు ఫిక్స్ అయిన నిలువుటద్దంలో చూసుకుంటూ ఉండేదాన్ని. అందరూ తనని చూసి భయపడేవారు గానీ.. నాకు మాత్రం చిన్నమ్మ దగ్గర మహా చనువు ఉండేది. ఎంతగా అంటే నేను జోకులు వేసేటంత. "అగో! నీకిష్టమైన బిడ్డ ఒచ్చింది. జోకులు చెప్పిచ్చుకో! కాళ్లు తొక్కిచ్చుకో!" అని లక్ష్మివాళ్లు ఆమెను ఏడిపిస్తుండేవారు. ఎక్కువగా నవ్విస్తే ఆ రోజు మాకు సినిమా గ్రాంటెడ్! తనే డబ్బులిచ్చి రాములు అనే మనిషిని తోడిచ్చి పంపేది. మా అమ్మ తరువాత నన్ను అంతగా గారాబం చేసిన మనిషి తనే! అందుకే.. గౌలీగూడకు వెళ్లడం అంటే నాకు ఇష్టంగా ఉండేది.

ఓసారి నాన్న ఏదో కోర్టు పనిమీద రమణయ్యను తీసుకుని హైదరాబాద్ వచ్చాడు. మొదటగా నన్ను చూసి తరువాత కోర్టుకు వెళ్లి అక్కడినుంచి గౌలిగూడలోని లక్ష్మీ వాళ్లింటికి వెళ్లాడు. పెద్దగా, వసతిగా ఉంటుందని బంధువుల్లో ఎవరు హైదరాబాద్‌కు వచ్చినా.. గౌలిగూడలోని లక్ష్మీ వాళ్లింటికే వచ్చేవారు. శనివారం కాలేజీ అవగానే నేను కూడా వెళ్లాను. నాన్న ఎప్పుడూ ఎవరింటికీ వెళ్లడు కనుక, నాన్న వచ్చాడని వాళ్లు బాగా మర్యాద చేసేవారు. ఆదివారం ఊరికి వెళ్లిపోతానని నాన్న చెబితే అక్కడే ఉన్న దేవానంద్ అన్నయ్య (మేము దేవన్న అనేవాళ్లం) నాన్నతో.. "ఇవాళ ఒక్కరోజు ఉండండి పెదనాయనా! సాయంత్రం రవీంద్రభారతిలో డాన్స్ ప్రోగ్రాం ఉన్నది. చూసి ఎల్లుండి పోదురు గానీ!" అన్నాడు. "నేను డాన్సులు ఏం జూస్త!" అన్నాడు గానీ.. దేవన్న పదేపదే అడగడంతో ఉండిపోయాడు.ఆ సాయంత్రం రెండు కార్లలో అందరమూ వెళ్లాం. నేను రవీంద్రభారతిని చూడటం అదే మొదలు. 'శాంతి వేదాంతం గారి కూచిపూడి నృత్య ప్రదర్శన' అని బయట పెద్ద బ్యానర్లు అమర్చారు. ఆ నాట్య ప్రదర్శన ఏర్పాటు చేసిన సంస్థలో దేవన్న ముఖ్య సభ్యుడు అనుకుంటా. లోపలికి వెళ్లగానే 'అబ్బ.. ఎంత పెద్ద స్టేజి' అనుకున్నాను. ఆ రోజు శాంతి వేదాంతం గారి నృత్యం అత్యద్భుతంగా ఉంది. కళ్లార్పకుండా ఆమెనే చూస్తూ ఉండిపోయాను. 'నేనూ, అక్కా ఇద్దరమే కదా! ఇట్లా చాలామంది ఉంటే ఎంత బాగుంటుంది? ముఖ్యంగా అన్నయ్యలుంటే ఇంకా బాగుంటుంది అనిపించేది. పద్మ చిన్నమ్మ నన్ను 'రామయ్యా' అని పిలిచేది ఎందుకో! ఆమె చేతికి ఎముకే లేదు అన్నట్లుగా.. మనుషులు నచ్చితే వాళ్లను నెత్తిన పెట్టుకునేది. వాళ్ల కోసం ఎంత ఖర్చయినా పెట్టేది. చాలా ప్రేమగా ఉండేది. ఆమె లావుగా ఉన్నా.. కళగా ఉన్న ముఖంతో బాగుండేది. వాళ్ల నాన్న రాజా లక్ష్మారావు జాగీర్దారు అప్పటికే చనిపోయారు. హైదరాబాద్‌లో వాళ్లకు చాలా ఆస్తులుండేవని చెప్పుకొనేవారు. వాళ్లింట్లో ఆ వైభవం, ఐశ్వర్యం కనిపించేవి. అయితే ఆ సౌకర్యాలను, విలాసాలను ఏకైక కూతురైన తను మాత్రమే అనుభవించకుండా అందరికీ పంచాలని చూసేది. కోపం, పంతం వస్తే కూడా అంతే తీవ్రంగా ఉండేది.తనకు కాళ్లు నొప్పులుగా ఉండేవేమో! కింద ఓ చాపేసుకుని పడుకుని.. "కాళ్లు తొక్కురా రామయ్యా!" అనేది. నేను కాళ్లు తొక్కుతూ పక్కనే ఉన్న ఇనుప బీరువాకు ఫిక్స్ అయిన నిలువుటద్దంలో చూసుకుంటూ ఉండేదాన్ని. అందరూ తనని చూసి భయపడేవారు గానీ.. నాకు మాత్రం చిన్నమ్మ దగ్గర మహా చనువు ఉండేది. ఎంతగా అంటే నేను జోకులు వేసేటంత. "అగో! నీకిష్టమైన బిడ్డ ఒచ్చింది. జోకులు చెప్పిచ్చుకో! కాళ్లు తొక్కిచ్చుకో!" అని లక్ష్మివాళ్లు ఆమెను ఏడిపిస్తుండేవారు. ఎక్కువగా నవ్విస్తే ఆ రోజు మాకు సినిమా గ్రాంటెడ్! తనే డబ్బులిచ్చి రాములు అనే మనిషిని తోడిచ్చి పంపేది. మా అమ్మ తరువాత నన్ను అంతగా గారాబం చేసిన మనిషి తనే! అందుకే.. గౌలీగూడకు వెళ్లడం అంటే నాకు ఇష్టంగా ఉండేది.ఓసారి నాన్న నాకు మాత్రం చిన్నమ్మ దగ్గర మహా చనువు ఉండేది. ఎంతగా అంటే నేను జోకులు వేసేటంత. "అగో! నీకిష్టమైన బిడ్డ ఒచ్చింది. జోకులు చెప్పిచ్చుకో! కాళ్లు తొక్కిచ్చుకో!" అని లక్ష్మివాళ్లు ఆమెనునాకు మాత్రం చిన్నమ్మ దగ్గర మహా చనువు ఉండేది. ఎంతగా అంటే నేను జోకులు వేసేటంత. "అగో! నీకిష్టమైన బిడ్డ ఒచ్చింది. జోకులు చెప్పిచ్చుకో! కాళ్లు తొక్కిచ్చుకో!" అని లక్ష్మివాళ్లు ఆమెనుఏదో కోర్టు పనిమీద రమణయ్యను తీసుకుని హైదరాబాద్ వచ్చాడు. మొదటగా నన్ను చూసి తరువాత కోర్టుకు వెళ్లి అక్కడినుంచి గౌలిగూడలోని లక్ష్మీ వాళ్లింటికి వెళ్లాడు. పెద్దగా, వసతిగా ఉంటుందని బంధువుల్లో ఎవరు హైదరాబాద్‌కు వచ్చినా.. గౌలిగూడలోని లక్ష్మీ వాళ్లింటికే వచ్చేవారు. శనివారం కాలేజీ అవగానే నేను కూడా వెళ్లాను. నాన్న ఎప్పుడూ ఎవరింటికీ వెళ్లడు కనుక, నాన్న వచ్చాడని వాళ్లు బాగా మర్యాద చేసేవారు. ఆదివారం ఊరికి వెళ్లిపోతానని నాన్న చెబితే అక్కడే ఉన్న దేవానంద్ అన్నయ్య (మేము దేవన్న అనేవాళ్లం) నాన్నతో.. "ఇవాళ ఒక్కరోజు ఉండండి పెదనాయనా! సాయంత్రం రవీంద్రభారతిలో డాన్స్ ప్రోగ్రాం ఉన్నది. చూసి ఎల్లుండి పోదురు గానీ!" అన్నాడు. "నేను డాన్సులు ఏం జూస్త!" అన్నాడు గానీ.. దేవన్న పదేపదే అడగడంతో ఉండిపోయాడు.భామనే సత్యభామనే' మొదలుకుని చేతుల్లో దీపాలు పెట్టుకునీ, పళ్లాన్ని కాలితో జరుపుతూ చేసే నృత్యాలు అబ్బురపరిచాయి. అంత దగ్గరగా చూడటం నాకు

# బీసీల వాదన వినకుండా కోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చింది



హైదరాబాద్, అక్టోబరు14: బీసీల వాదన వినకుండా తెలంగాణ హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందని ఎంపీ, బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి కన్వీనర్ ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యానించారు. మంగళవారం బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్‌ని ఆర్.కృష్ణయ్య, కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే ఇవ్వడంతో న్యాయం జరుగలేదని పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇచ్చి బీసీల నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు. బీసీలకు అవమానం, అన్యాయం జరిగిందని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.బంద్‌కి సంపూర్ణ మద్దతు: కోదండరాంబీసీ సంఘాలు చెప్పిన అంశాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బీసీ బంద్‌కి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించామని కోదండరాం పేర్కొన్నారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి: జాజుల శ్రీనివాస్ గౌడ్‌బీసీ రిజర్వేషన్స్‌ని అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించే తెలంగాణ బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలపాలని బీసీ జేఏసీ తెలంగాణ జన సమితి నేతలు తమ కార్యాలయానికి వచ్చి అడిగారని తెలిపారు. తమ కంటే ముందే బంద్‌కి కోదండరాం సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తుచేశారు. కోదండరాం మద్దతుతో బంద్ వందశాతం సక్సెస్ అయినట్లేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు కోదం దరాం అని ప్రశంసించారు జాజుల శ్రీనివాస్ గౌడ్.తెల ంగాణలోని రెండున్నర కోట్ల బీసీల హక్కుల కోసం ఈ బంద్ చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సమాజం ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్స్ కోసం బిల్లు రూపకల్పన చేశారని తెలిపారు జాజుల శ్రీనివాస్ గౌడ్.బీసీల నోటికాడి ముద్దను కొంతమంది లాక్కుంటున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్స్ వ్యతిరేకులారా.. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. అఖిల పక్షాన్ని రాష్ట్రపతి, ప్రధానిని కల్పించాలని కోరారు. రాష్ట్రపతి, ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే.. వారి ఇళ్ల ముందు ధర్నా చేపట్టాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు



హైదరాబాద్:తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టీ ప్రభాకర్ రావు.. తన ఐ క్లౌడ్ అకౌంట్ పాస్‌వర్డ్ పోలీసులకు చెప్పాల్సిందేనని ఆదేశించింది. ఒకవేళ ఆ క్లౌడ్ సమాచారాన్ని డిలీట్ చేసినట్లు తేలితే. నిందితుడిపై తీసుకో వాల్సిన చదపరి చర్యలు గురించి ఆలోచిస్తామని సుప్రీం ధర్మా సనం తెలిపింది. ఈ కేసులో తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అయిన ప్రభాకర్ రావు.. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అడిగిన సమాచారం ఇవ్వాల్సిందేనని సుప్రీం కోర్టు మంగళవారం (అక్టోబర్ 14న) ఆదేశించింది. ఈ మేరకు ప్రభాకర్ రావు తన యాపిల్ ఐ క్లౌడ్ పాస్ వర్డ్ రీసెట్ చేయాలని, ఆ సమాచారాన్ని.. దర్యాప్తు అధి,కారులకు ఇవ్వాలని జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఆర్ మహాదేవన్ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షం లో ఆ సమాచారాన్ని తీసుకోవాలని సిట్‌కు సుప్రీం సూచించింది. అయితే క్లౌడ్‌లోని సమాచారం డిలీట్ చేయడానికి ప్రయత్నిం చినట్లు తేలితే.. తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు తదుపరి విచారణ ను సుప్రీం కోర్టు నవంబర్ 18కి వాయిదా వేసింది.ప్రభాకర్ రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ జరిపింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కూడా మధ్యంతర అప్లికేషన్‌దాఖలు చేసింది. ప్రభాకర్ రావుకు అరెస్ట్ నుంచి ఇచ్చిన మధ్యంతర రక్షణను రద్దు చేయాలని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.ఆ విషయాలు తెలిస్తే కోర్టు షాక్ అవుద్ది.వాదనల సందర్భంగా దర్యాప్తునకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కోర్టుకు నివేదించారు మెహతా. ప్రభాకర్ రావు గురించి కొన్ని విషయాలు చెబితే కోర్టు కుడా షాక్‌కు గురవుతుందని తెలిపారు. ఈ మేరకు వివరాలు కోర్టుకు సమర్పించారు. ఈ క్రమంలోనే ప్రభాకర్ రావు తన ఐ క్లౌడ్‌లోని ఉన్న సమాచారాన్ని డిలీట్ చేశారని. కోర్టు ప్రొటెక్టివ్ ఆర్డర్ ఉన్నా ఇలా చేశాడని సొలిసిటర్ జనరల్ ఆరోపించారు. అయితే సిట్ విచారణలో గతంలో ప్రభాకర్‌రావు సంచలన విషయాలు అంగీకరించిన విషయం తెలిసిందే.ప్రభాకర్ రావు పాస్‌వర్డ్ మరిచిపోయారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిదింతుడిగా ఉన్న ప్రభాకర్ రావు తరఫున సీనియర్ అడ్వొకేట్ దామ శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు కొట్టిపారేశారు. ప్రభాకర్ రావు దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు. ఆయన్ను 11 సార్లు విచారణకు పిలిచారని, 18 గంటలు విచారించారని తెలిపారు. అదంతా వీడియో రికార్డింగ్ అయిందని పేర్కొన్నారు. తేలిపోతుందని వాదించారు. ఇక, తన పాత ఐ క్లౌడ్ అకౌంట్ పాస్‌వర్డ్‌ను ప్రభాకర్ రావు మరిచిపోయారని కోర్టుకు తెలిపారు శేషాద్రి నాయుడు. అయితే ప్రభాకర్ రావు పాస్‌వర్డ్ చెప్పిన తర్వాత.. ఐ క్లౌడ్ సమాచారాన్ని పోలీసులు తెలుసుకు ంటే. ఈ కేసులో డొంక కదిలే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. 2023 ఎన్నికల సమయంలో ఒక్క రోజే 600 మంది ఫోన్లు ట్యాప్, ఈ లిస్ట్‌లో కాంగ్రెస్ కీలక ఉన్నారని అప్పట్లో వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి.

# బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆమె కుమార్తెపై కేసు నమోదు



జూబ్లీహిల్స్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో పార్టీలన్ని ప్రచార కార్యక్రమాలతో బిజీగా ఉన్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలన్ని అభ్యర్థులను ప్రకటించాయి. ఈ అంశంలో బీఆర్ఎస్ పార్టీ మిగతా పార్టీలతో పోలిస్తే ఓ అడుగు ముందే ఉంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత బరిలో దిగింది. పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండటంతో.. ప్రస్తుతం ఆమె ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో బిజీగా ఉన్నారు. సునీతతో పాటు ఆమె కుమార్తె మాగంటి అక్షర సైతం ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈక్రమంలో మాగంటి సునీత, ఆమె కుమార్తెకు ఊహించని షాక్ తగిలింది. వారిద్దరి మీద కేసు నమోదయ్యింది. ఆ వివరాలు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత, ఆమె కుమార్తెల మీద తాజాగా కేసు నమోదయ్యింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గాను వారిపై కేసు నమోదు చేశారు. మాగంటి సునీత, ఆమె కుమార్తె ఇద్దరూ.. వెంకటగిరిలోని ఓ ప్రార్థన మందిరం వద్ద అనుమతులు తీసుకోకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారి చర్యలతో ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటనలో మాగంటి సునీత, ఆమె కుమార్తెలతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మీద కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌తో పాటు మరో నలుగురి బీఆర్ఎస్ నాయకులు కూడా ఉన్నారు. వీరందరి మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే.. బీఆర్ఎస్ లీడర్లు అంజద్ అలీఖాన్, ఆజం అలీ, షఫీ, ఫయాం వంటి వాళ్లు.. వెంకటగిరిలోని ఓ ప్రార్థన మందిరం వద్ద బీఆర్ఎస్ పార్టీ కండువాలు ధరించి చేతిలో కరపత్రాలతో కనిపించారు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం వెలుగు లోకి వచ్చింది.దీని గురించి సమాచారం అందిన వెంటనే.. ఫ్లయి ంగ్ స్క్వాడ్ టీమ్ డిప్యూటీ తహసీల్దార్ ఫ్రాన్సిస్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఈసమయంలో ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత, ఆమె కుమార్తె, ఇతర బీఆర్ఎస్ నాయకులు.. చేతిలో కార్డులు పట్టుకుని, ప్రార్థనలు చేసుకుని వస్తున్న వారిని.. తమ మాటలతో ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు గుర్తించారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళికి పూర్తిగా విరుద్ధమని, మతపరమైన ప్రదేశాలలో రాజకీయ ప్రచారాలు చేయకూడదని ఫ్రాన్సిస్ స్పష్టం చేశారు. వీరిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీని ఆధారంగా జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మసీదు వద్దకు వెళ్లి ప్రచారం చేసినందుకు గానుమాగంటి సునీతను 1గా, ఆమె కూతురు మాగంటి అక్షరను 2గా, మరికొంతమందిని చేరుస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని వారిపై ఆరోపణలు ఉన్నాయి.

# తెలంగాణ జిల్లాల్లో కవిత యాత్ర



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఇటీవలి కాలంలో కల్వకుంట్ల కవిత పెను సంచలనంగా మారారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత. ఆ పార్టీలోని కొందరు నేతలపై సంచలన ఆరోప ణలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ అస్తిత్వం కోసం పోరాటం చేయనున్నట్లు ప్రకటించిన కల్వకుంట్ల కవిత. తెలంగాణ జాగృతి పేరుతో రకరకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా కల్వకుంట్ల కవిత.. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన కీలక నిర్ణయం తీసు కున్నారు. తెలంగాణ వ్యాప్తంగా యాత్ర చేపట్టాలని కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు.అక్టోబర్ చివరి వారంలో ప్రారంభించనున్న ఈ యాత్రలో భాగంగా తెలంగాణ మొత్తం 33 జిల్లాల మీదుగా కొనసాగేలా ప్రణాళికలు రూపొందించారు. అయితే తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఫొటో లేకుండానే ఈ యాత్రను నిర్వహించాలని కల్వకుంట్ల కవిత నిర్ణయించారు. ఇక ఈ యాత్రలో తన ఫోటోతోపాటు.. తెలం గాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోను. యాత్ర పోస్టర్లలో డిజైన్ చేయాలని తెలంగాణ జాగృతి శ్రేణులకు కల్వకుంట్ల కవిత ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం ఆమె బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చి.. సొంతంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమ ర్శలు, పోరాటం చేస్తున్న నేపథ్యంలోనే కేసీఆర్ ఫోటో ఉంటే.. తమ శ్రేణులకు తప్పుడు సంకేతాలు వెళ్తాయనే ఉద్దేశంతోనే కేసీఆర్ ఫోటో లేకుండా ఈ యాత్రను నిర్వహించాలని భావిస్తు న్నారు. ఇక ఇప్పటికే తెలంగాణ మేధావులు, విద్యావంతులతో గత కొంతకాలంగా కల్వకుంట్ల కవిత వరుసగా భేటీ అవుతు న్నారు.ఈ క్రమంలోనే యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం విడుదల చేయనున్నట్లు జాగృతి వర్గాలు వెల్లడిం చాయి. ఇక ఈ యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధిం చడం కోసం పోరాటాలు చేసి. ఇప్పుడు ఎవరూ పట్టించు కోకుండా ఉండే వారిని కల్వకుంట్ల కవిత కలవనున్నారు. అంతేకాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యావంతులు, సామాజిక వేత్తలతోనూ కవిత ముచ్చటించనున్నారు. తెలంగాణ ప్రధాన ఎజెండాగానే తెలంగాణ జాగృతి పనిచేస్తుందని కల్వకుం ట్ల కవిత స్పష్టం చేశారు. బీసీల హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజల ముందు బట్టబయలు చేస్తామని తేల్చి చెప్పారు.

# వేములవాడ ఆలయ విస్తరణ రాజన్న గుడిలోని దర్గా తొలగింపు



వేములవాడ: వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాన ఆలయంలో దర్శనాలు నిలిపివేశారు. ఈ క్రమంలో ఆలయ ప్రాంగణంలోని దర్గాను తొలగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు అనేక మంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. చాలా ఏళ్లుగా దర్గా తొలగించాలనే డిమాండ్ ఉందని.. చివరకు దాన్ని తొలగించడానికి ప్రభుత్వం ముందుకువచ్చినట్లు చెబుతున్నారు. ఈ దర్గాపై హిందువుల ఆగ్రహానికి కారణం ఏంటంటే?దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి అలయ విస్తరణ పనుల జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాన ఆయలంలో దర్శనాలను నిలిపివేశారు. రాజన్న దర్శనం ఇక నుంచి ఎల్ఈడీ స్క్రీన్‌లలో. రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లోనే భక్తులు దర్శనం చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక కోడె మొక్కులు భీమేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తాజాగా తెలిపారు. ఈ నేథ్యంలో రాజన్న ఆలయం గురించి ఓ విషయం తీవ్ర చర్చనీయాంశమైంది. రాజన్న గుడిలోని దర్గాను తొలిగిస్తున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా ప్రధాన ఆలయ ప్రాంగణంలో ఉన్న హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ ఖాజా బాగ్ సవార్ దర్గాను తొలగిస్తున్నట్లు పేర్కొంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. చాలా ఏళ్లుగా హిందువులు చేస్తున్న పోరాటం ఫలించిందని చెబుతున్నారు. ఇది మంచి పరిణామని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. దర్గాను వేరే చోటుకు తరలించడానికి ముస్లిం వర్గం, ప్రభుత్వం కలిసి నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే కలిసి ముస్లిం వర్గాన్ని ఒప్పినట్లు పేర్కొంటున్నారు. ఈ మేరకు రవీందర్ గౌడ్ అనే వ్యక్తి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# మాగంటి సునీతని అవమానిస్తారా మంత్రులపై బీఆర్ఎస్ ఫైర్



హైదరాబాద్, అక్టోబరు14: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్‌లు అవమానించారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మంత్రులకి అసలు మానవత్వం ఉందా? అని ప్రశ్నించారు.ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. కమ్మ సామాజికవర్గం వాళ్లు ఓట్లు వేస్తే అదే సామాజి కవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యారని పేర్కొన్నారు. అదే సామాజికవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చనిపోతే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వచ్చిందని గుర్తుచేశారు. మాగంటి సునీత బిడ్డలు, కొడుకు ప్రచారం చేస్తే యాక్షన్ ఎలా అవుతుంది.? అని ప్రశ్నల వర్షం కురిపించారు శ్రీనివాస్ గౌడ్.మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే మాగంటి సునీతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతుంటే పక్కనే మేయర్ ఉన్నారని.. బీఆర్ఎస్ నుంచి గెలిచి మేయర్ కాంగ్రెస్‌లో చేరారని ఫైర్ అయ్యారు. ఈ విషయంలో మహిళా మేయర్ కనీసం స్పందించి ఉంటే బాగుండేదని చెప్పుకొచ్చారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చనిపోతే దేశవ్యాప్తంగా రాజీవ్ గాంధీ ఫొటోలతో ప్రచారం చేయలేదా..? అని నిలదీశారు. ఆడబిడ్డను మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్ అవమానించారని ఫైర్ అయ్యారు. మంత్రుల భాషను మహిళలు గమనించాలని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బయటపడ్డ బోగస్ ఓట్లు



హైదరాబాద్, అక్టోబర్ 14: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బోగస్ ఓట్లు కలకలం రేపుతున్నాయి. వెంగళరావు నగర్‌లో నకిలీ ఓట్లు బయటపడ్డాయి. బూత్ నంబర్ 125లో 27 బోగస్ ఓట్లు ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ అధికారులు గుర్తించారు. ఒకే ఇంట్లో ఒకే వ్యక్తికి 3 ఓట్లు ఉండడంతో బోగస్ ఓట్ల బాగోతం బయటపడింది. దీంతో ఎన్నికల అధికారులకు ఇంటి యజమాని ఫిర్యాదు చేశాడు. తనకు తెలియకుండానే తన ఇంటి నెంబర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు ఓటర్ కార్డులు పొందారని ఇంటి యజమాని చెబుతున్నాడు. ఇంటి ఓనర్ ఫిర్యాదుతో వెంటనే ఎలక్షన్ కమిషన్ అధికారులు విచారణ చేపట్టారు.బోగస్ ఓట్లు బయటపడటంతో వెంగళరావు నగర్ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ఓట్లు చోరీ అవుతున్నాయంటూ కాలనీవాసులు మండిపడుతున్నారు.కాగా. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో దొంగ ఓట్లు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మొన్న యూసఫ్‌గూడలో దొంగ ఓట్లు బయటపడగా.. తాజాగా వెంగళరావు నగర్‌లో బోగస్ ఓట్ల బాగోతం బయటకొచ్చింది. వెంగళరావు నగర్‌లో ఒకే ఇంట్లో 27 ఓట్లు బయటపడగా. వారిలో ఒక ఓటరు మాత్రమే ఆ ఇంట్లో నివసిస్తున్నాడు. మిగిలిన వారు ఎవరో కూడా తమకు తెలియదని యజమాని చెబుతున్నాడు. ఓనర్ భార్య మరణించడంతో ఆ ఇంట్లో యజమాని ఒక్కరే నివాసం ఉంటున్నాడు. ఓటర్ల జాబితాలో ఉన్న వారు ఎవరూ కూడా తమకు సంబంధించిన వారు కాదని, వాళ్లు ఎవరో కూడా తనకు తెలియదని ఇంటి యజమాని చెబుతున్నాడు. ఈ క్రమంలో దొంగ ఓట్లు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై ఎన్నికల అధికారులు విచారణ చేపట్టారు.

# సూర్యాపేట ఇన్‌చార్జ్ కోసం కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు గాంధీభవన్‌కు తాకిన అలజడి



సూర్యాపేట :కాంగ్రెస్ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం తర్వాత సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు మొదలైంది. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని ఆయన అనుచ రులు కోరుతున్నారు. అధ్యక్ష ఎన్నికల కోసం పరిశీలకులు తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వోత్తమ్ రెడ్డిని సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ప్రకటించాలని కోరుతూ రెండు రోజుల క్రితం గాంధీభవన్‌లో ఆయన అనుచరులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఇటీవల రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అయితే ఇవాళ సర్వోత్తమ్ రెడ్డి వర్గానికి పోటీగా పటేల్ రమేష్ రెడ్డి అనుచరుల గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు అసెంబ్లీ ఎన్నికల్లో చివరి నిముషం వరకు సూర్యాపేట టికెట్ కోసం ప్రయత్నించినా పటేల్ రమేష్ రెడ్డికి దక్కలేదు. ఆయన స్థానంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డికి టికెట్ దక్కినా ఆయన గెలవలేకపోయారు. రెండుసార్లు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను త్యాగం పటేల్ రమేష్ రెడ్డికి ఇన్‌చార్జ్ ఇవ్వాలని అనుచరులు గాంధీభవన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట ఇన్‌చార్జ్‌గా ఎవరిని నియమిస్తారనే అంశం ఆసక్తికరంగా మారింది.

# సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు బీఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఫైర్



వరంగల్, అక్టోబరు14: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (మంగళవారం) వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల నేతలు కలిసి స్థానిక ఎన్నికలని అడ్డుకున్నారని ఆరోపించారు.బీసీ రిజర్వేషన్‌కి కట్టుబడి 42శాతం రిజర్వేషన్ ఇస్తున్నామని తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిపి ఆమోదించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తూర్పు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ నిధులు అందించామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులను తమ ప్రభుత్వం కేటాయించిందని ప్రకటించారు.త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకి భూమి పూజ చేస్తామని వివరించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు అందించామని స్పష్టం చేశారు. త్వరలోనే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం చేస్తామని వెల్లడించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేశామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# వైసీపీ నాయకులు ఎంత దోచుకున్నారో ప్రజలకు తెలుసు



**విశాఖ:** మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజుపై ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మండిపడ్డారు. అదీప్ రాజ్ నిన్ననే నిద్రలోంచి లేచినట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు. మద్యం కుంభకోణంలో వైసీపీ నాయకులు ఎంత దోచుకున్నారో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మద్యం కుంభకోణం ఎవరు తనతో చేయించారో ప్రధాన నిందితుడు జనార్దన్ రావు చెప్పకనే చెప్పాడని పేర్కొన్నారు. దొంగే దొంగ అన్నట్టుగా ఉంది అదీప్ రాజ్ వ్యవహారమని చెప్పుకొచ్చారు. అదీప్ రాజ్ తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని ఖండించారు.తాను మూడుసార్లు ఎమ్మెల్యేగా చేశాను తన క్యారెక్టర్ ఏమిటో ప్రజలకు తెలుసని ఎమ్మెల్యే రమేష్ బాబు ధీమా వ్యక్తం చేశారు. పరవాడలో జరిగిన కల్తీ మద్యం డంపింగ్ గుర్తించిన వెంటనే.. మీడియా సమక్షంలో ఎక్సైజ్ అధికారులకు పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆదేశాల ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రాజకీయాలలో అధికారపక్షంగా ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా తనది కాదని, తనకంటూ.. ఒక చిత్తశుద్ధి ఉందని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు.

# కారుకూతలు కూస్తే తోలు తీస్తాం జోగికి కొల్లు రవీంద్ర వార్న్



**అమరావతి, అక్టోబర్ 14:** విజయవాడలో మద్యం దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు మంత్రి కొల్లు రవీంద్ర. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అమ లును మంత్రి స్వయంగా పరిశీలించారు. యాప్ ఉపయోగాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో జోగి రమేష్.. చంద్రబాబు ఇంటికి వచ్చినందుకే వైసీపీ నేతలు డిపాజిట్లు కోల్పోయి పార్టీ అడ్రెస్ గల్లంతైందన్నారు. మళ్లీ చంద్రబాబు ఇంటికొస్తా అంటున్న జోగిరమేష్ కారుకూతలు కూస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని జనార్దన్ రావు స్పష్టమైన వాంగ్మూలం ఇచ్చారన్నారు. బందరు పిచ్చోడు పేర్ని నాని రాత్రులు ఆంబోతులా రంకెలు వేసి ఉదయం అదే పోలీసుస్టేషన్‌కు వెళ్లి గడ్డాలు పట్టుకోవటం చూశామన్నారు.కల్తీ మద్యం అంటూ కుట్రకు తెరలేపిన ఏ ఒక్కరినీ వదలమని వార్నింగ్ ఇచ్చారు. కుట్రకు పాల్పడ్డ నిందితులు ఎక్కడ దాక్కున్నా పట్టుకొచ్చి శిక్షిస్తా మన్నారు. శవరాజకీయాల్లో ఆరితేరిన జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిప డ్డారు. ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ వైసీపీ నకిలీ మద్యం అంటూ ప్రజల్ని భయపెట్టాలని చూస్తోందన్నారు. వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై వాస్తవాలు అన్నీ బహిర్గతం చేస్తున్నామని తతెలి పారు. ఇప్పటి వరకూ 19వేల మంది యాప్ డౌన్లోడ్ చేసుకున్నారని.. ఎక్సైజ్ విధానాన్ని ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థను గాడిలో పెట్టామని.. శాఖాపరంగా ఎవరు తప్పు చేసినా వదిలి పెట్టమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# విశాఖ ఏఐ రాజధానిగా మారుతుంది



**కర్నూలు, అక్టోబరు14:** విశాఖపట్నానికి గూగుల్ ఏఐ హబ్) రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతుందని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నానికి రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభపరిణామమని అభివర్ణించారు. (మంగళవారం) కర్నూలు జిల్లాలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సీఎం చంద్రబాబు ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలని తీసుకువచ్చి హైదరాబాద్‌ని అభివృద్ధి చేశారని.. ఇవాళ విశాఖకు గూగుల్‌ని తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చుతున్నారని ప్రశంసించారు. పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం, సమర్థవంతమైన నాయకత్వం ఉండటంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని వివరించారు మంత్రి అనగాని సత్యప్రసాద్.సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు కష్టపడుతూ వివిధ కంపెనీల ప్రతినిధులతో గంటల కొద్దీ చర్చలు జరిపి ఏపీకి పరిశ్రమలను తీసుకొస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల్లో ఏపీకి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు వచ్చాయని వెల్లడించారు. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందుతాయని తెలిపారు. సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం డిజిటల్ సిటీకి రాజధానిగా మారతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# ప్రధాని పర్యటనకు 1,800 మంది పోలీసులతో భద్రత



**శ్రీశైలం :** ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారలను దర్శించుకున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ వెల్లడించారు. 1800 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. శ్రీశైలంలో మంగళ వారం పోలీస్, లైజనింగ్ అధికారులతో భద్రతపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి హెలిపాడ్‌కు చేరుకున్నప్పటి నుంచి దర్శనం అనంతరం తిరిగి వెళ్లే వరకు.. ఆయన పర్యటించే ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించాలని సూచించారు.కీలక ప్రాంతాలు, కూడళ్లలో సాయుధ బలగాలతో పికెట్ ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని పది సెక్టార్లుగా విభజించి. సెక్టార్‌కో ఉన్నతాధికారిని ఇన్‌చార్జిగా నియమించినట్లు తెలిపారు. జియోగ్రా ఫికల్ మ్యాప్ ద్వారా ప్రధాని పర్యటించే ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భారీ భద్రత ఉంటుందని.. రోడ్డు మార్గాలు, కీలక కూడళ్లు, ఆలయ ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సిబ్బందిని నియమించి వారికి బైనాక్యులర్‌తో నిరంతరం పరిశీలించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. శ్రీశైలానికి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని.. 24/7 కొనసాగించాలని చెప్పారు. కమాండ్ కంట్రోల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కెమెరాలను పరిశీలించాలని.. ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.హెలీపాడ్, గుడి, శివాజీ స్ఫూర్తి కేంద్రం ప్రాంతాల్లో ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలలో యాక్సెస్ కంట్రోల్ ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. శివాజీ స్ఫూర్తి కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రౌడ్ కంట్రోల్ కోసం రూఫ్ టాప్, క్యూఆర్టీ, స్పెషల్ పార్టీలను నియమించుకోవాలని ఆదేశించారు. ప్రధాని పర్యటనకు వచ్చిన సుమారు 1800 మంది పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రత్యేకమైన డ్యూటీ పాసులను జారీ చేసినట్లు చెప్పారు. డ్యూటీలో ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ ఐడీ కార్డులు ధరించాలని సూచించారు.

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ప్రారంభంపై నిర్మలమ్మ ఆసక్తికర ట్వీట్



**విశాఖపట్నం :** భారత టెక్నాలజీ రంగంలో మరో చారిత్రక ఘట్టం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 1 గిగావాట్ సామర్థ్యం గల హైపర్ స్కేల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి గూగుల్ భారీ పెట్టుబడితో ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్టు ప్రారంభం సందర్భంగా దిల్లీలో జరిగిన 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. "దిల్లీలో జరిగిన కార్యక్రమంలో గూగుల్ ఏఐ ప్రాజెక్టు ప్రారంభం ఒక చారిత్రక సందర్భం.గూగుల్ సీఈవో సుందర్ పిచ్చాయ్‌మరోవైపు.. ఏపీలో ఏఐ హబ్, డేటా సెంటర్ ఏర్పాటుపై అంతర్జాతీయంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో గూగుల్ అండ్ ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్ ట్వీట్ చేశారు. ఈ హబ్‌లో గెగావాట్ – స్కేల్ కంప్యూట్ కెపాసిటీ, నూతన అంతర్జాతీయ సబ్ సీ గేట్ వే ఉన్నాయని వివరించారు. అతిపెద్ద విద్యుత్ ఆధారిత మౌలిక సదుపాయలు ఉండనున్నాయని వెల్లడించారు. తమ మెరుగైన సాంకేతికతను భారతీయ పెట్టుబడుదారులకు, ప్రజలకు అందించే కార్యక్రమం ఇదని అభివర్ణించారు. దేశం మొత్తం ఏఐని మరింత వేగవంతం చేయడంలో.. మరిన్ని పరిశోధనలకు ఇది ఆస్కారం ఇస్తోందని గూగుల్ సీఈవో సుందర్ పిచ్చాయ్ పేర్కొన్నారు. విశాఖ ఏఐ సిటీలో 1 గిగావాట్ సామర్థ్యంతో కూడిన హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ప్రారంభమైంది. గూగుల్ రాబోయే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు రూ. 80,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుంది. ప్రధాని నరేంద్ర మోదీ గారి దూరదృష్టి విధానాల వల్ల భారత్ నేడు డిజిటల్ ఫౌంటెన్‌హెడ్‌గా అవతరించింది. ఇప్పుడు భారత్ ఏఐ, క్వాంటమ్ రంగాల్లో కూడా ప్రపంచానికి నాయకత్వం వహించబోతోంది. ఈ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ తీసుకున్న అద్భు తమైన ముందడుగు అభినందనీయం" ఆమె ట్వీట్‌లో పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టుతో విశాఖపట్నం ప్రపంచ టెక్ మ్యాప్‌పై కొత్త కేంద్రముగా నిలవనుంది. గూగుల్ ప్రతినిధులు చెబుతున్న వివరాల ప్రకారం.. ఈ హబ్ ద్వారా 12 దేశాలకు సబ్‌సీ కేబుల్ కనెక్టివిటీ ఏర్పాటుచేస్తారు. ఇది భారత్‌లో డేటా భద్రత, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కృత్రిమ మేధ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీయనుంది.'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా విశాఖలో గూగుల్ ఏఐ హబ్ మరో మహా మైలురాయిగా నిలవనుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# లిక్కర్ స్కాంలో సిట్ దూకుడు పీఎల్ఆర్ ప్రాజెక్ట్‌లో సోదాలు



**అమరావతి/హైదరాబాద్, అక్టోబర్ 14:** మద్యం కుంభకోణం కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో ఏపీ సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో నలుగురు సిట్ అధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. ఏపీ లిక్కర్ స్కాం డబ్బులు పీఎల్ఆర్ ప్రాజెక్టులోకి మళ్లించినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. పీఎల్ఆర్ ప్రాజెక్టులోకి రూ.15 కోట్లు, డికాట్ లాజిస్టిక్స్ నుంచి రూ. 25 కోట్లు మళ్లించినట్టు సిట్ గుర్తించింది. దీంతో నిధుల మళ్లింపుపై పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో సిట్ బృందం ఆధారాలు సేకరిస్తోంది. అందుబాటులో ఉన్న సిబ్బంది నుంచి అధికారులు వివరాలను సేకరించే పనిలో ఉన్నారు.మరోవైపు మిథున్ రెడ్డి నివాసంతో పాటు పలు చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరులోని నివాసాలు, కార్యాలయాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు సిట్ అధికారులు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్, ప్రశాసన్ నగర్, యూసుఫ్ గూడ గాయత్రీహిల్స్‌లోని మిథున్ నివాసాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. అలాగే కొండాపూర్‌లోని కార్యాలయంలోనూ సిట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో కీలక పత్రాలను సీజ్ చేసినట్లు సమాచారం. కాగా.. మద్యం కుంభకోణంలో ఏ4గా ఉన్న ఎంపీ ఈ కేసులో అరెస్ట్ అయి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.ఇదిలా ఉండగా.. ఈనెల 20న యూఎస్ వెళ్లాలంటూ ఎంపీ మిథున్ రెడ్డి ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై ఈరోజు (మంగ ళవారం) న్యాయస్థానం విచారించనుంది. 27న యూఎస్‌లో జరిగే భేటీలో పాల్గొనాల్సి ఉందని.. అక్కడకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోర్టును ఎంపీ మిథున్ రెడ్డి కోరారు.

# పేదవాడి ఆరోగ్యానికి అండగా ప్రభుత్వం: ఎంపీ కేశినేని



విజయవాడ, అక్టోబర్ 14: గవర్నమెంట్ హాస్పిటల్‌లో అభివృద్ధిపైల (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏమేమి లోటుపాట్లు ఉన్నాయనే అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హాస్పిటల్లో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించామని. తాము ఊహించిన దానికన్నా డాక్టర్లు ఎక్కువ అభివృద్ధి చేస్తున్నారన్నారు. పెద్దపెద్ద హాస్పిటల్స్‌లో అవ్వని ఆపరేషన్స్ ప్రభుత్వ హాస్పిటల్లో చేసి కేసులు సాల్వ్ చేస్తున్నారని తెలిపారు. వైద్యులు కొన్ని రిక్వైర్మెంట్స్ అడిగారని. వాటిని త్వరలోనే వాళ్లకు అందజేస్తామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. త్వరలో కన్స్ట్రక్షన్ రెడీ అయిపోతే మరిన్ని అధునాతన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పేదవాడి కోసం ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎంపీ కేశినేని చిన్ని హామీ ఇచ్చారు.అధునాతన పరికరాలు అందిస్తాం: బోండా ఉమాప్రభుత్వ ఆస్పత్రిలో జరిగిన రివ్యూ మీటింగ్‌లో డాక్టర్లను అభినందించామని ఎమ్మెల్యే బోండా ఉమా తెలిపారు. అన్ని శాఖలకు సంబంధించిన హెచ్ఓడీలు ఈ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారన్నారు. డాక్టర్లు రోగులకు మంచి సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు హాస్పిటల్లో కూడా చేయలేని కేసులకు ఆపరేషన్ చేసి రోగులను బతికించారని డాక్టర్లను అభినందించారు. మరిన్ని అధునాతన పరికరాలు డాక్టర్లు కోరారని.. వాటిని కూడా సమకూర్చేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. నూతన బిల్డింగ్ సిద్ధం అవ్వగానే మరిన్ని అత్యాధునిక పరికరాలతో ప్రజలకు సేవలు అందిస్తామని ఎమ్మెల్యే బోండా ఉమా వెల్లడించారు.డాక్టర్లను అభినందించడం సంతోషం: వెంకటేశ్వర్లుసరైన సమయంలో సరైన వైద్యం అందిస్తున్నందుకు రివ్యూ మీటింగ్‌లో కలెక్టర్, ఎంపీ.. తమను అభినందించారని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిన్టెం ట్ ఏ వెంకటేశ్వర్లు తెలిపారు. డాక్టర్లని అభినందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమకు కావాల్సిన కొన్ని అత్యాధునిక పరికరాలు కోసం కలెక్టర్, ఎంపీకి చెప్పామని.. వాటిని వెంటనే అందిస్తామన్నారని చెప్పారు. తాము అడిగిన ప్రతిపాదనన్నింటికీ కలెక్టర్, ఎంపీ ఒప్పుకున్నారని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిన్టెంట్ ఏ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం: హోంమంత్రి అనిత




**అమరావతి, అక్టోబర్ 14:** గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం శుభ పరిణామమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్ర చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయంగా అభివర్ణించారు. గూగుల్ డేటా సెంటర్ రాకతో ఉత్తరాంధ్ర ప్రపంచ పటంలో నిలవనుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు హైదరాబాద్?లో హైటెక్ సిటీ అభివృద్ధి చేశారని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్?గా తీర్చిదిద్దబోతున్నారని అన్నారు. ఆనాడు హైదరాబాద్?కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చారని. ప్రస్తుతం విశాఖకు గూగుల్?ను తీసుకొస్తున్నాంని పేర్కొన్నారు.సాంకేతికతతో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్ర వాసిగా ఎంతో సంతోష పడుతున్నానని అన్నారు మంత్రి. విశాఖను ఐటీ హబ్‌గా మార్చుతున్న సీఎం చంద్రబాబుకు, ఐటీ మంత్రి లోకేష్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు విశాఖ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు హోంమంత్రి అనిత.

గూగుల్ రాక ఏపీలో గేమ్ ఛేంజర్: యార్లగడ్డటెక్ ప్రపంచంలో ఏపీకి చారిత్రాత్మక రోజు అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట రావు అన్నారు. గూగుల్ క్లౌడ్?తో ఏపీ ప్రభుత్వం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని తెలిపారు. గూగుల్ ఆంధ్రప్రదేశ్?లో అడుగుపెట్టిందని.. డిజిటల్ ఇన్నో వేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. గూగుల్ రావడం ఆంధ్రప్రదేశ్‌లో గేమ్ ఛేంజర్ కాబోతుందని అన్నారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ వచ్చిన తరువాత అనేక ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు క్యూ కట్టాయన్నారు. హైదరాబాద్‌ను స్వరూపం మార్చివేసిందని గుర్తుచేశారు. అదే విధంగా గూగుల్ రాకతో ఏపీలో కూడా ఐటీ రంగం మరింత అందుకోనుందని యార్లగడ్డ వెంకటరావు ధీమా వ్యక్తం చేశారు.

# నకిలీ మద్యం కేసులో మరో కీలక పరిణామం



**అమరావతి, అక్టోబర్ 14:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో సంచలన విషయాలు రోజుకొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా నకిలీ మద్యం కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు, మాజీ మంత్రి జోగి రమేశ్ మధ్య జరిగిన వాట్సాప్ సంభాషణ చాటింగ్ మంగళవారం లీక్ అయింది. తనకు కాల్ చేయాలని జనార్దన్ రావుకు జోగి రమేశ్ మెసేజ్ పెట్టారు.తన ఇంటికి రావాలంటూ తొలుత మెసేజ్ పెట్టి.. ఆఫ్రికా ఎప్పుడు వెళ్తున్నావంటూ జనార్దన్ రావును జోగి రమేశ్ అడిగారు. ఒక్కసారి ఫేస్ టైమ్‌లో మాట్లాడాలని జనార్దన్ రావుకు జోగి రమేశ్ మెసేజ్ పెట్టారు. ఈ వాట్సాప్ చాటింగ్‌ను పోలీసులు ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు.అయితే ప్రస్తుతం మళ్లీ నకిలీ మద్యం తయారు చేయాలని మాజీ మంత్రి జోగి రమేశ్ తనను ఆదేశిస్తేనే.. ఈ పనికి పూనుకున్నట్లు ఈ కేసులో నిందితుడు జనార్దన్ రావు ఇప్పటికే వెల్లడించారు. జోగి రమేశ్ ఆదేశాలతోనే గతంలో సైతం నకిలీ మద్యం తయారు చేసేవాడినని చెప్పారు.కానీ ప్రభుత్వం మారిన తర్వాత నకిలీ మద్యం తయారీని తాను నిలిపి వేసినట్లు జనార్దన్ రావు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు నకిలీ మద్యం తయారు చేయాలని జోగి రమేశ్ ఆదేశాల మేరకే తాను ఈ నకిలీ మద్యం తయారు చేయడం ప్రారంభించానని జనార్దన్ రావు వివరించారు.అదికూడా ఉమ్మడ చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లెలోనే ఈ నకిలీ మద్యం తయారు చేయమడం వెనుక ఉన్న గల కారణాలను సైతం జనార్దన్ రావు ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే జోగి రమేశ్‌తో తనకు ఉన్న సన్నిహిత సంబంధాలున్నాయని వివరించారు. ఇక గత ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యాన్ని తాను తయారు చేసినట్లు జనార్దన్ రావు ఇటీవల విడుదల చేసిన వీడియాలో వెల్లడించిన విషయం విదితమే.మరో వైపు ఈ నకిలీ మద్యం కేసు దర్యాప్తును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. కృష్ణా,గోదావరి జిల్లా రేంజ్ డీఐజీ అశోక్ కుమార్‌ను ఈ సిట్‌కు హెడ్‌గా నియమించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ కేసులో పురోగతిని ప్రభుత్వానికి తెలియజేయాలని జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది.

# మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరు

**కర్ణాటక:** కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది నవంబర్ నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి రెండున్నరేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సీఎం, మంత్రివర్గ మార్పు ఉండవచ్చంటూ మీడియాలో వరుస కథనాలు వస్తున్న విషయం తెలిసిందే. నవంబర్‌లో ఈ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సీఎం సిద్ధరామయ్య యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న 50 శాతం మంది మంత్రులను తొలగించి, కొత్తవారికి అవకాశం ఇస్తారన్న కథనాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేదని వ్యాఖ్యానించారు. ఇటీవలే కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ఓ వార్తా ఛానెల్‌తో మాట్లాడుతూ.. సీఎం మార్పుకు



హైకమాండ్ అభిప్రాయం సరిపోతుందని శాసనసభ్యుల అభిప్రాయం కాదని చెప్పిన విషయం తెలిసిందే. డీకే వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ 'వీటికి నేను సమాధానం చెప్పను. హైకమాండ్ అంటే హైకమాండ్. హైకమాండ్‌తోపాటూ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ముఖ్యమే. మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరు. దాంతోపాటూ హైకమాండ్ ఆశీస్సులు కూడా అవసరమే' అని చెప్పుకొచ్చారు. అంతేకాదు క్యాబినెట్ సహచరులకు సీఎం ఇటీవలే విందు ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.విందు పార్టీకి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణతో సంబంధం లేదు. నేను తరచుగా విందులు నిర్వహిస్తుంటాను' అని అన్నారు. ఇది ఒక సాధారణ సమావేశం అని ఆయన స్పష్టంచేశారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందే బీహార్ రాజకీయ పార్టీలకు ఈసీ ఆదేశం




**బీహార్ :** అసెంబ్లీ ఎన్నికలనేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ అక్కడి రాజకీయ పార్టీలకు కీలక ఆదేశాలు జారీచేసింది. ఎన్నికల ప్రచార ప్రకటనలకు పార్టీలు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు మంగళవారం అన్ని పార్టీలకు మార్గదర్శకాలు ఇచ్చింది.అభ్యర్థులు సోషల్ మీడియాతో సహా ఎలక్ట్రానిక్ లేదా డిజి టల్ ప్లాట్‌ఫామ్‌లలో ఏదైనా రాజకీయ ప్రకటనలను ప్రచురించడానికి లేదా ప్రసారం చేయడానికి ముందు మీడియా సర్టిఫికేషన్ తీసుకోవడం, మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు ధ్రువీకరణ పత్రం పొందడాన్ని ఈసీ తప్పనిసరి చేసింది. రాజకీయ ప్రచారాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు ఈసీ అధికారులు పేర్కొన్నారు.రాజకీయ ప్రకటనల కోసం ముందస్తు ధ్రువీకరణ ప్రక్రియను పర్యవేక్షించడానికి జిల్లా, రాష్ట్రస్థాయిలో పలు మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రాజకీయ పార్టీలపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన 75 రోజులలోపు ప్రచార ఖర్చుల పూర్తి వివరాలను రాజకీయ పార్టీలు సమర్పించాలని ఈసీ సూచించింది.

# ఐపీఎస్ అధికారి ఆత్మహత్యపై నిష్పాక్షిక విచారణ జరపాలి

**చండీగఢ్:** హరియాణా సీనియర్ ఐపీఎస్ అధికారి వై పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేసారు. పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను రాహుల్ గాంధీ మంగళవారంనాడిక్కడ కలుసుకుని వారిని ఓదార్చారు. పూరన్ కుమార్ తన నివాసంలో తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర సంచలనమైంది. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి.పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను కలుసుకున్న అనంతరం మీడియాతో రాహుల్ మాట్లాడుతూ, ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులు ఎంత విజయం సాధించినా అణిచివేత తప్పదనే తప్పుడు సంకేతాలు వెళ్లేలా చేస్తుందని అన్నారు. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ,



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఐపీఎస్ అధికారి కుటుంబానికి సంబంధించినదని కాదని, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి సంబంధించినదని అన్నారు. తండ్రిని కోల్పోయిన పూరన్‌కుమార్ పిల్లలు ఇద్దరూ చాలా ఒత్తిడిలో ఉన్నారని, చాలాకాలంగా ఐపీఎస్ అధికారిపై వివక్ష కొనసాగించినట్టు తెలుస్తోందని రాహుల్ అన్నారు.పూరన్ కుమార్ అక్టోబర్ 7న రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎనిమిది పేజీల సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజర్నియాతో సహా పలువురు పేర్లు ఆయన ప్రస్తావించారు. కుల వివక్ష, మానసిక వేధింపులు, పబ్లిక్‌లో అవమానించడం వంటి చర్యలకు వీరు పాల్పడ్డారని ఆరోపించారు.

# హరియాణా అధికారి కేసు డీజీపీని సెలవుపై పంపిన ప్రభుత్వం

**హర్యానా:** సీనియర్ ఐపీఎస్ అధికారి వై.పూరన్ కుమార్(52) ఆత్మహత్యకు కారణమయ్యారని ఆరోపణలున్న హరియాణా డీజీపీని ఆ పదవి నుంచి తొలగించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీవ్ర రూపం దాల్చుతో ంది. డీజీపీపై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్షాలు, దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో హరియాణా ప్రభుత్వం డీజీపీ శత్రుజీత్ కపూర్‌పై చర్యలు తీసుకుంది. డీజీపీని సెలవుపై పంపించింది.ఈ కేసుకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజర్ని యాను ఇప్పటికే ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈ క్రమంలోనే డీజీపీ శత్రుజీత్ కపూర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. 48 గంటల్లోగా డీజీపీని పదవి నుంచి తొలగించాలని దళిత సంఘాలు ఆందోళనలు చేశాయి. తమ డిమార్‌ను నెరవేర్చకపోతే హరియాణా, చండీగఢ్ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 5లక్షల వాల్మీకి సమాజానికి చెంది న ఉద్యోగులు రాజీనామా చేస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే డీజీపీ శత్రుజీత్?ను సెలవుపై పంపించామని హరియణా ముఖ్యమంత్రి మీడియా సలహాదారు రాజీవ్ జైట్లీ తెలిపారు.ల్యాప్‌టాప్ కోసం అమ్నీత్ కుమార్‌కు నోటీసులుఇదిలా ఉండగా పూరన్ కుమార్ భార్య అమ్నీత్ పి కుమార్‌కు చండీగఢ్ పోలీసులు నోటీసు జారీ చేశారు. విచారణలో భాగంగా పూరన్ కుమార్‌కు చెందిన ల్యాప్‌టాప్‌ను సమర్పించాలని నోటీసులో తెలిపారు. ఆ ల్యాప్?టాప్?ను డిజిటల్ పరీక్ష కోసం ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరికి పంపాలని నిర్ణయించినట్లు పోలీసులు వర్గాలు తెలిపాయి. అందులో కీలకమైన సమాచారం, అలాగే సూసైడ్‌నోట్ అసలు డ్రాఫ్ట్ ఉండొచ్చవని భావిస్తోన్నట్లు పేర్కొన్నాయి. సూసైడ్ నోట్ స్వయంగా పూరన్ రాశారా లేక ఆయన ల్యాప్‌టాప్‌లోనే రూపొందిం చారా అనే విషయాలను నిర్ధారించాలని తెలిపాయి. పూరన్ తన మరణానికి ముందు ఈమెయిల్ ద్వారా పంపినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ నోట్ ఎవరెవరికి, ఎప్పుడు పంపారు అనే అంశాలను కూడా సమగ్రంగా పరిశీలిస్తోంది.పూరన్ కుమార్? బలవన్మరణానికి సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో డీజీపీ శత్రుజీత్, రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర పేర్లను చేర్చాలంటూ ఆయన భార్య సీనియర్ ఐఏఎస్ అధికారిణి అమ్నీత్ కుమార్ డిమాండ్ చేశారు. ఆయన బలవన్మరణానికి ఉన్నతాధికారుల వేధింపులే కారణమని, వారిపై చర్యలు హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీకి అమ్నీత్ ఇప్పటికే లేఖ రాశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ, దోషులు ఏ స్థాయివారైనా వదిలిపెట్టేది లేదని స్పష్టంచేశారు.



# లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత

**ఛత్తీస్‌గఢ్, అక్టోబర్ 14:** ఆపరేషన్ కగార్ లక్ష్యంగా భద్రతా బలగాలు ఛత్తీస్‌గఢ్‌లో దూసుకు పోతున్నాయి. అందులో భాగంగా కర్రేగుట్ట అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో మావోయిస్టులు దాచి ఉంచిన పేలుడు పదార్థాలను భారీగా భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. 51 లైవ్ బిజిఎల్.. 100హెచ్డీ అల్యూమినియం వైర్ కట్టలు, 50పైపులతోపాటు భారీగా ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.సీఆర్పీఎఫ్ 229,153,196, తద్వల బేస్ క్యాంపు నుండి కోబ్రా 206 సంయుక్తంగా ఈ కూంబింగ్‌లో పాల్గొన్నాయి. అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా సోదాలు నిర్వహిస్తూ.. మావోయిస్టులు దాచిపెట్టిన పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను ఇప్పటికే స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.మరో వైపు మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను పోలీసుల ఎదుట లొంగిపోయారు. దాదాపు 60 మంది మావోయిస్టులతో కలిసి మంగళవారం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా పోలీస్



ఉన్నతాధికారులు ఎదుట ఆయన లొంగిపో యారు. మావోయిస్టు పార్టీ విధానాలపై అసంతృ ప్తి వ్యక్తం చేస్తూ ఇటీవల మల్లోజుల లేఖ విడుదల చేసిన విషయం విదితమే.2026, మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకం గా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా దేశంలో మావోయిస్టులను దాదాపుగా నిర్మూలిం చింది. అలాగే ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యాన్ని సైతం భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి.ఇప్పటికే భద్రత బలగాల చేతిలో వందలాది మంది మావోయిస్టులు మరణించగా.. పలువురిని అరెస్ట్ చేశారు. ఇక మృతి చెందిన మావోయిస్టుల జాబితాలో ఆ పార్టీ అగ్రనేతలు సైతం ఉన్న సంగతి తెలిసిందే. మంగళవారం మావోయిస్టు అగ్రనేత లొంగిపోయిన కొద్దిసేపటికే వారు నిల్వ ఉంచి ఆయుధాలను సైతం భద్రతా బలగాలు భారీ ఎత్తున స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

# కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్

**ఛండీగఢ్, అక్టోబర్ 14:** హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్‌ను ఆ రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నియమించింది. ప్రస్తుతం హర్యానా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఏండీగా ఓం ప్రకాశ్ సింగ్ విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు రాష్ట్ర డీజీపీగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నతాధికారులు కుల వివక్ష, అవమానాలు, వేధింపులు తట్టుకో లేక హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే.ఆయన. తన సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియా సహా 8 మంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు రాశారు. వారి వేధింపులే తన ఈ ఆత్మహత్యకు కారణమ ంటూ ఆయన రాసిన లేఖలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచే కాకుండా.. పూరన్ కుమార్ కుటుంబం నుంచి తీవ్ర ఒత్తిడి పెరిగింది. దాంతో రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియాపై ప్రభుత్వం ఇప్పటికే బదిలీ వేటు వేసింది. అలాగే డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవుపై



ప్రభుత్వం పంపించింది. దీంతో కొత్త డీజీపీగా తాత్కాలిక నియామకం అనివార్యమైంది.మరో వైపు అక్టోబర్ 7వ తేదీన ఆత్మహత్య చేసుకున్న పూరన్ కుమార్ కుటుంబం.. తమకు న్యాయం చేయాలంటూ దేశ రాజధాని న్యూఢిల్లీలోని ప్రముఖ రాజకీయ పార్టీల అధినేతలతో వరుస భేటీ అవుతుంది. ఈ ఆత్మహత్య కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని.. అలాగే పూరన్ కుమార్ మరణించే ముందు పేర్కొన్న ఉన్నతాధికారులను కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబం కోరుతుంది. ఆ క్రమంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ సైతం హర్యానాలోనఈ కుటుంబం మంగళవారం పరామర్శించను న్నారు.పూరన్ కుమార్ భార్య అమ్నేతి కుమార్.. అదే రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్ సమయంలో.. హర్యానా ముఖ్యమంత్రి నయిబ్ సింగ్ సైనీ సారథ్యంలోని ఉన్నతాధికారి బృందం విదేశాల్లో పర్యటిస్తుంది. పూరన్ కుమార్ తెలుగు రాష్ట్రానికి చెందిన వారు.

# కదులుతున్న బస్సులో మంటలు 15 మంది సజీవదహనం



**జైసల్మేర్:** రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో మంగళవారంనాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. థైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదుపుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి 15 మంది సజీవదహనమయ్యారు. మరో 25 మంది గాయపడ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు వెంటనే బస్సులు నిలిపివేశారు. నేషనల్ హైవేపై బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకోవడంతో కిలోమీటర్ల వరకూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని అర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. అయితే అగ్నిప్రమాదానికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు.

# బిహార్ అసెంబ్లీ ఎలక్షన్స్ - 71 మందితో తొలి జాబితా విడుదల చేసిన బీజేపీ

**బిహార్ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మంగళవారం 71 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో ఉపముఖ్యమంత్రులు, మంత్రులు స్థాయి కీలక నేతల పేర్లు కూడా ఉన్నాయి.బిజేపీ విడుదల చేసిన జాబితా ప్రకారం, బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తారాపూర్ నుంచి, మరో డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్ స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. ఇక మాజీ ఉపముఖ్యమంత్రి తార్కిషోర్ ప్రసాద్- కతిహార్ స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు.ఇక రాష్ట్ర మంత్రుల విషయానికి వస్తే, రేణు దేవి- బెట్టియా, నితీశ్ మిశ్రా- జంజర్పూర్, మంగళ్ పాండే- సివాన్, , నితిన్ నబీన్ బంకీపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. శ్రేయస్ సింగ్- జముయ్‌స్థానంలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారుదూకుడు మీదున్న ఎన్‌డీఏఅతి త్వరలో బిహార్? అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, విపక్ష పార్టీల్లో సీట్ల కేటాయింపుపై ఇంకా తర్జనభర్జనలు జరుగుతున్నాయి. కానీ అధికార ఎన్?డీఏ కూటమి మాత్రం మంచి దూకుడు మీద ఉంది. ఇప్పటికే కూటమి పార్టీల మధ్య (243) సీట్ల పంపకంపై ఒప్పందం కుదిరింది.సీట్ల పంపకం ప్రకారం, బిహార్‌రాష్ట్రంలో బీజేపీ- 101 స్థానాలు, ముఖ్యమంత్రి నితీశ్? కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ)- 101 సీట్లు, కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి



పార్టీ (రామ్ విలాస్)- 29 సీట్లు, కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం)- 6 సీట్లు, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుశ్వాహా సారథ్యంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం)- 6 సీట్లలో పోటీ చేయనున్నాయి.విపక్షాల పరిస్థితి ఏంటిమరోవైపు మహాగట్బంధన్‌లో సీట్ల పంపకం ఇంకా పూర్తి కాలేదు. కాంగ్రెస్ 70 సీట్లు అడుగుతుంటే, విపక్ష కూటమి పార్టీలు, ముఖ్యంగా ఆర్‌జేడీ మాత్రం ఈసారి కాంగ్రెస్‌కు కేవలం 19 సీట్లు మాత్రమే కేటాయించడానికి మొగ్గు చూపుతోందని సమాచారం. మరోవైపు ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్‌ను కాంగ్రెస్ సీఎం అభ్యర్థిగా అంగీకరిస్తుందో, లేదో ఇంకా తెలియరాలేదు. దీనికి తోడు ఆర్జేడీ చీఫ్? లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పక్కలో బల్లెంలా తయారయ్యాడు. ఇక చిన్నచిన్న పార్టీలైన ముకేశ్ సాహ్నికి చెందిన వికాశ్ షీల్ ఇన్సాన్ పార్టీ (వీపీఐ), సీపీఐ (ఎంఎల్) కూడా ఈసారి ఎక్కువ సీట్ల కోసం గట్టిగా బేరసారాలు ఆడుతున్నాయి. ఇది విపక్ష కూటమికి కాస్త ఇబ్బంది కలిగించే అంశమే అని చెప్పుకోవచ్చు.ప్రశాంత్ కిశోర్ పరిస్థితి ఏమిటి?బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ కీలక ప్రకటన చేశారు. ఆరు సంవత్సరాల క్రితం అమేఠీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అవమానకరమైన ఓటమిని చవిచూసినట్లే, రాబోయే బిహార్ ఎన్నికల్లో ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ ఓడిపోతారని జోస్యం చెప్పారు. కొద్ది రోజుల క్రితం జన్ సురాజ్ పార్టీ 51 మంది అభ్యర్థులతో విడుదల చేసిన మొదటి జాబితాపై, చాలా మంది ఆశావహులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిని ప్రశాంత్ కిశోర్ చాలా తేలికగా తీసుకున్నారు. ఇవన్నీ సహజమే అని ఆయన అన్నారు. కానీ ఆయన కూడా ఈ ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ ఏడాది బిహార్? అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో నవంబర్? 6, 11 తేదీల్లో జరగనున్నాయి.

# చైనాను వణికించిన భూకంపం

**చైనా :** చైనాలో భారీ భూకంపం సంభవించింది. షింజియాంగ్ లో మంగళవారం భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.2గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి పది కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో భవనాలు ఊగిపోయాయి. ప్రజలు భయంతో ఇండ్ల నుంచి బయటకి పరుగులు తీశారు. అయితే, ఈ విపత్తులో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు.కాగా, గత వారం సిచువాన్ ప్రావిన్స్‌లోని జిన్‌లాంగ్ కౌంటీలో భూమి కంపించిన విషయం తెలిసిందే. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 5.4గా నమోదైనట్లు చైనా భూకంప కేంద్రం తెలిపింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ భూకంపం ధాటికి పొరుగున ఉన్న భూటాన్ లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అక్కడ భూకంపం తీవ్రత 3.1గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ భూకంపం ధాటికి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, ఈ ఘటనలో ధాటికి ప్రాణ నష్టానికి సంబంధించి ఎలాంటి సమాచారం లేదు.



# టెస్టు కెప్టెన్‌గా శుభమన్ గిల్ ఖాతాలో రికార్డు



**న్యూఢిల్లీ:** టీమిండియా టెస్టు కెప్టెన్ శుభమన్ గిల్‌తన ఖాతాలో కొత్త రికార్డు వేసుకున్నాడు. టెస్టు కెప్టెన్సీ చేపట్టిన తర్వాత తొలిసారి ఓ సిరీస్‌ను కైవసం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను ఇండియా క్లీన్ స్వీప్ చేసింది. దీంతో కెప్టెన్‌గా రెండో సిరీస్‌లోనే అతను విజయాన్ని తన రికార్డుల్లోకి చేరుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌కు కూడా సారథ్య బాధ్యతలను గిల్ చేపట్టాడు. విదేశీ గడ్డపై జరిగిన ఆ సిరీస్ 2-2 తేడాతో సమం అయ్యింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి సీనియర్ క్రికెటర్లు టెస్టు క్రికెట్‌కు దూరం కావడంతో.. వారి స్థానంలో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన గిల్ తన సారథ్య లక్షణాలతో ఆకట్టుకున్నాడు. ప్రధాన బ్యాటర్‌గా రాణించడంతో పాటు జట్టులోని ప్లేయర్లను మేనేజ్ చేసిన విధానంలోనూ గిల్ సక్సెస్ అయ్యాడువిండీస్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత గిల్ మీడియాతో మాట్లాడారు. కెప్టెన్సీని గౌర వంగా భావిస్తున్నట్లు చెప్పారు. అయితే ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వహించే విధానాన్ని అలవరుచుకుంటున్నట్లు తెలిపారు. ఆటగాళ్లను ఎలా మ్యానేజ్ చేయాలన్న అంశాలను కూడా నేర్చుకున్నట్లు చెప్పారు. మ్యాచ్ పరిస్థితికి అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకోవడం కీలకం అన్నారు. రెండో టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 300 పరుగల ఆధిక్యంలో ఉన్నామని, పిచ్ చాలా నిర్జీవంగా ఉందని, అందుకే ఫాలోఆన్ ఆడించామన్నారు. స్పీడ్ బౌలింగ్ వేసే ఆల్‌రౌండర్లు విదేశీ పిచ్‌లపై అవసరం ఉంటుందని, అందుకే నితీశ్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఒక బ్యాటర్‌గా నిర్ణయాలు తీసుకుంటానని, కానీ కెప్టెన్‌గా కాదన్నారు. చిన్నతనం నుంచే జట్టును గెలిపించే తత్వాన్ని నేర్చుకున్నట్లు చెప్పారు.వెస్టిండీస్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-0 తేడాతో ఇండియా స్వీప్ చేసింది. బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా చేతుల మీదుగా కెప్టెన్ శుభమన్ గిల్ ట్రోఫీని అందుకున్నారు. ఈ సిరీస్‌లో అద్భుత ప్రదర్శనక కనబరిచిన ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మ్యాన్ ఆఫ్ సిరీస్ అవార్డు దక్కింది. ఓ టెస్టు మ్యాచ్‌లో జడేజా సెంచరీ చేశాడు. ఇక రెండు మ్యాచుల్లో కలిపి అతను 8 వికెట్లు కూడా తీసుకున్నాడు. అహ్మదాబాద్ ఇన్నింగ్స్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా దక్కిందతనికి. ఆరో స్థానంలో బ్యాటింగ్ చేపట్టడం సంతోషంగా ఉందన్నాడు. కోచ్ గౌతం గంభీర్ తనకు అవకాశం కల్పించినట్లు జడేజా పేర్కొన్నాడు.ఇక ఢిల్లీలో జరిగిన రెండో టెస్టులో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కుల్దీప్ యాదవ్‌కు దక్కింది. ఈ మ్యాచ్‌లో అతను 8 వికెట్లు తీసుకున్నాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 5, రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తీసుకున్నాడతను. అహ్మదాబాద్ టెస్టుతో పోలిస్తే ఇది భిన్నమైన వికెట్ అని అన్నాడు. ఎక్కువ సంఖ్యలో ఓవర్లు వేయడం ఓ ఛాలెంజ్ అని, దాన్ని ఎంజాయ్ చేసినట్లు చెప్పాడు. ఢిల్లీ పిచ్‌పై పెద్దగా స్పిన్ లేదని, వికెట్ డ్రైగా ఉందన్నాడు. బ్యాటర్లను ఔట్ చేయడం ఆనందాన్నిస్తుందన్నాడు. కీలక సమయాల్లో జడేజా తనకు సహకరించినట్లు చెప్పాడు.

# అతిపెద్ద మార్కెట్ క్రాష్ ఈ ఏడాదే



ప్రపంచ చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్ ఈ ఏడాది సంభవించ బోతున్నదని ప్రముఖ రచయిత రాబర్ట్ కియోసాకి హెచ్చరించారు. రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న అతి విలువైన లోహాల్లో ప్రస్తుతం పెట్టుబడులు పెట్టడం శ్రేయస్కరం కాదని, ఇవి ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉన్నదని రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత ఆయన ఎక్స్‌లో హెచ్చరించారు. ఈ ఏడాది అతి విలువైన లోహాలపై పెట్టుబడులు పెట్టడం మంచి పరిణామం కాదన్నారు. కాగితం ఆధారిత పెట్టుబడుల నుంచి స్పష్టమైన ఆస్తులకు మారాలనే తన నిరంతర సలహా అని సూచించారు. ముఖ్యంగా వెండి, ఎథెరియంను ఆచారణాత్మక పారిశ్రామిక అనువర్తనాలేనని, వీటిని తక్కువ విలువ కలిగిన వస్తువులు మాత్రంగా గుర్తించనని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పొదుపు చేసేవారికి నిరాశ తప్పదని తన అభిప్రాయాన్ని నొక్కి చెప్పారు. బంగారం, వెండి, బిట్‌కాయిన్, ఎథెరియం వంటి భౌతిక, వర్చ్యువల్ ఆస్తులలో పెట్టుబడులు పెట్టాలని ఆయన ప్రజలకు సూచించారు. నిజమైన ఆస్తుల్లో మాత్రమే పెట్టుబడులు పెట్టాలని, వీటిలో రియల్ ఎస్టేట్ కీలకమని, భవిష్యత్తులో భూమి బంగారంగా మారుతున్నదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. అలాగే వెండి, ఎథెరియంలు సంపద సంరక్షణ సాధనాలుగా మాత్రమే కాకుండా పరిశ్రమలో కూడా ఉపయోగించబడుతాయని చెప్పారు

# చెక్ క్లియరెన్స్‌లో కొత్త విధానం ఇప్పుడు కొన్ని గంటల్లోనే



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకింగ్ విధానంలో కీలక మార్పులు తీసుకువస్తోంది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిం చేందుకు నిబంధనలలో మార్పులు తీసుకువ స్తోంది. ముఖ్యంగా ఏదైనా చెక్ క్లియరెన్స్ కావాలంటే రెండు, మూడు రోజుల సమయం పట్టేది. కొన్ని సందర్భాలలో ఇంకా ఎక్కువ సమ యం పట్టేది. కానీ ఇప్పుడు అలాంటి సమస్యకు గుడ్‌బైక్ చెప్పే రోజులు రానున్నాయి. ఇప్పుడు కొన్ని గంటల్లోనే క్లియరెన్స్ కానుంది. భారతదేశంలో చెక్కు క్లియరింగ్ వ్యవస్థ చాలా వేగంగా మారనుంది. బ్యాచ్-ఆధారిత ప్రక్రియ నుండి నిరంతర క్లియరింగ్, రియలైజేషన్ తర్వాత సెటిల్మెంట్‌కు మారుతుంది. అంటే చెక్కుల నుండి నిధులు సాధారణ ఒకటి నుండి రెండు పని దినాలకు బదులుగా కొన్ని గంటల్లోనే మీ బ్యాంక్ ఖాతాకు చేరుతాయి. అక్టోబర్ 4న అధికారికంగా అమలులోకి రాకముందే శుక్రవారం కొత్త చెక్ క్లియరెన్స్ సిస్టమ్ ట్రయల్ రన్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధృవీకరించింది. కొత్త విధానం ప్రకా రం, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒకే ప్రెజెంటేషన్ సెషన్‌లో బ్యాంకు శాఖలలో జమ చేసిన అన్ని చెక్కులను స్కాన్ చేసి, ముగింపు రోజు కోసం వేచి ఉండ టానికి బదులుగా, తక్షణమే సెంట్రల్ క్లియరి ంగ్ హౌస్‌కు పంపుతారు. క్లియరింగ్ హౌస్, "చెక్ ఇమేజ్‌లను నిరంతర ప్రాతిపదికన డ్రాం యూ బ్యాంకులకు విడుదల చేస్తుంది. డ్రాయీ బ్యాంకుకు చెక్ ఇమేజ్ వచ్చిన తర్వాత చెక్ క్లియర్ అవుతుందా లేదా అని నిర్ధారి చడానికి సాయంత్రం 7 గంటల వరకు సమయం ఉంటుంది.చెక్‌ల భద్రతను పెంచడానికి రిజర్వ్ బ్యాంక్ పాజిటివ్ పే సిస్టమ్‌ను తప్పనిసరి చేసింది. ఈ విధానంలో రూ.50,000 కంటే ఎక్కువ విలువైన చెక్‌ల కోసం కస్టమర్లు ముందుగానే కొన్ని వివరాలు బ్యాంకుకు సమర్పించాలి. వాటిలో అకౌంట్ నంబర్, చెక్ నంబర్, చెక్ తేదీ, చెక్ మొత్తం లబ్ధిదారుడి పేరు తెలియజేయాలి. ఈ వివరాలను చెక్ డిపాజిట్ చేయడానికి కనీసం 24 పని గంటల ముందు బ్యాంకుకు ఈ-మెయిల్ ద్వారా పంపించాలి.బ్యాంక్ వాటిని ధృవీకరించిన తర్వాత చెక్ వివరాలు సరిపోలితే క్లియర్ అవుతుంది. ఒకవేళ వివరాలు సరిపోలకపోతే చెక్ తిరస్కరించబడుతుంది. మీరు మళ్లీ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. రూ.5లక్షల కంటే ఎక్కువ విలువైన చెక్‌లకు పాజిటివ్ పే సిస్టమ్ తప్పనిసరి. అయితే రూ.50,000పైన ఉన్న చెక్‌లకు దీనిని ఉపయోగించమని బ్యాంకులు సిఫార్సు చేస్తున్నాయి.ఆర్బీఐ ఈ కొత్త విధానాన్ని రెండు దశల్లో అమలు చేయనుంది. మొదటి దశ అక్టోబర్ 4, 2025 నుంచి మొదలైంది. రెండో దశ జనవరి 3, 2026 నుంచి అమలు చేయనున్నారు. ఈ కొత్త విధానం చెక్ క్లియరెన్స్‌ను వేగవంతం చేయడమే కాకుండా మీ లావాదేవీలను మరింత సురక్షితం చేస్తుంది. కస్టమర్లు తమ చెక్ వివరాలను జాగ్రత్తగా నింపడం, పాజిటివ్ పే సిస్టమ్‌ను ఉపయోగిం చడం ద్వారా పూర్తి ప్రయోజనాన్ని పొందవచ్చు.

# 23 ఏళ్ల క్రికెటర్‌ను విమర్శించడం సిగ్గుచేటు మాజీ క్రికెటర్‌పై మండిపడ్డ కోచ్ గౌతం గంభీర్



న్యూఢిల్లీ: టీమిండియా ప్రధాన కోచ్ గౌతం గంభీర్ సీరియస్ అయ్యారు. మాజీ క్రికెటర్ క్రిస్ శ్రీకాంత్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియా టూరు కోసం వన్డే జట్టుకు బౌలర్ హర్షిత్ రాణాను ఎంపిక చేసిన అంశాన్ని గంభీర్ సమర్థించారు. అయితే గంభీర్ కోసం ఎప్పుడూ తల ఊపే హర్షిత్ రాణాను ఆసీస్ టూరుకు ఎంపిక చేశారని శ్రీకాంత్ ఇటీవల విమర్శించారు. తన యూట్యూబ్ ఛానల్‌లో శ్రీకాంత్ ఆ వ్యా ఖ్యలు చేశారు.వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ ముగిసిన నేపథ్యంలో ఇవాళ గంబీ ,ర్ మీడియాతో మాట్లాడుతూ.యూట్యూబ్ ఛానల్ కోసం 23 ఏళ్ల క్రికె టర్‌ను విమర్శించడం సిగ్గు చేటు అని మాజీ క్రికెటర్ శ్రీకాంత్‌పై టీమి ండియా కోచ్ గౌతం గంభీర్ మండిపడ్డారు. ఆసీస్ టూరుకు హర్షిత్ రాణాను ఎంపిక చేసిన అంశాన్ని ఆయన సమర్థించారు. . యూట్యూబ్ ఛానల్‌లో శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇది చాలా సిగ్గు చేటు అని, మీ స్వంత యూట్యూబ్ ఛానల్ కోసం 23 ఏళ్ల క్రికెటర్‌ను విమర్శిస్తారా, ఇది చాలా అన్యాయం అని గంభీర్ అన్నారు. మెరిట్ ఆధారంగానే హర్షిత్ రాణా జాతీయ జట్టుకు ఎంపికైనట్లు గంభీర్ చెప్పారు. ఆ క్రికెటర్ తండ్రి సెలెక్షన్ కమిటీలో లేరని, మాజీ క్రికెటర్ కాదని, ఎన్‌ఆర్‌ఐ కూడా కాదని తెలిపారు. తన సత్తాపై హర్షిత్ క్రికెట్ ఆడుతున్నాడని, అలాగే కొనసాగుతాడని, వ్యక్తులను టార్గెట్ చేయడం సమంజసం కాదు అని భారత కోచ్ పేర్కొన్నారు.హర్షిత్ రాణా 10 మ్యాచుల్లో 19 వికెట్లు తీశాడని, ఒకవేళ అది సరిపోదనుకుంటే, అప్పుడు సెలెక్షన్ కమిటీ అతన్ని తొలగిస్తుందన్నారు. పర్ఫార్మెన్స్ ఆధారంగా ఆటగాళ్లను టార్గెట్ చేయాలని, ఆ జాబ్ చేసేందుకే సెలెక్టర్లు ఉన్నారని, సోషల్ మీడియాలో 23 ఏళ్ల వ్యక్తి గురించి అనుచితంగా మాట్లాడితే, అది అతని మైండ్‌సెట్‌ను ఎలా దెబ్బతీస్తుందో ఆలోచించరా అని గంభీర్ అన్నారు. అయితే హర్షిత్ రాణా, గంభీర్ మధ్య ఐపీఎల్ అనుబంధం ఉన్నట్లు శ్రీకాంత్ ఆరోపించారు. ఆ ఇద్దరూ కోల్‌కతా జట్టుకు ఆడినట్లు మాజీ క్రికెటర్ పేర్కొన్నారు. ఆ కారణంగానే హర్షిత్‌ను ఆస్ట్రేలియా టూరుకు సెలెక్ట్ చేసినట్లు చెప్పారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ప్రారంభంకానున్నది.

# 7 వికెట్ల తేడాతో ఇండియా విక్టరీ




న్యూఢిల్లీ: వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను 2-0 తేడాతో సొంతం చేసుకున్నది ఇండియా. ఢిల్లీలో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 121 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండియా.. అయిదో రోజు తొలి సెషన్‌లో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నది. భారత ఓపెనర్ కేఎల్ రాహుల్ 58 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. టెస్టుల్లో రాహుల్ 21వ అర్ధ సెంచరీ నమోదు చేశాడు. 102 బంతుల్లో అతను హాఫ్ సెంచరీ కొట్టాడు.ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 518 రన్స్ స్కోరు చేసి డిక్లేర్ చేయగా.. వెస్టిండీస్ తన తొలి ఇన్నింగ్స్‌లో 248 రన్స్ చేసి ఫాలోఆన్ ఆడింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ బ్యాటర్ల కాస్త మెరుగ్గా ఆడాడు. క్యాంప్‌బెల్, హెూప్‌లు సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఆ తర్వాత లోయర్ ఆర్డర్‌లోనూ విండీస్ బ్యాటర్లు కీలక రన్స్ సాధించారు. దీంతో విండీస్ 120 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది.ఈ విక్టరీతో వరల్డ్ టెస్టు పాయింట్ల టేబుల్‌లో 61.9 శాతం పాయింట్లు జతకలిశాయి. అయినా ప్రస్తుతం భారత జట్టు మూడవ స్థానంలో ఉన్నది.

# కొత్త కస్టమ్స్ నిబంధనలతో అమెరికాకు సరుకుల రవాణాను సులభతరం చేసిన గరుడవేగ




అంతర్జాతీయ లాజిస్టిక్స్, సరిహద్దు రవాణాలో విశ్వసనీయ సంస్థ అయిన గరుడవేగ తాజాకస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అవసరాలకు పూర్తిగా అనుగుణంగా ఉందని ప్రకటించింది. భారతదేశం నుండి యునైటెడ్ స్టేట్స్‌కు మరింత సజావుగా, నమ్మకమైన షిప్పింగ్ అనుభవాన్ని అందిం చడానికి కంపెనీ తన గ్లోబల్ లాజిస్టిక్స్ భాగస్వాములతో కలిసి పనిచేసింది.ఆగస్టు 2025 చివరిలో అమలులోకి వచ్చిన %ఖ.ా%. కస్టమ్స్ విధానాలలో తాజా మార్పుల కారణంగా, కొన్ని షిప్‌మెంట్ల ప్రాసెసింగ్‌లో తాత్కాలిక ఆలస్యం ఏర్పడింది. ఇది వ్యక్తిగత, గృహ వస్తువుల సకాల డెలివరీపై ప్రభావం చూపింది. ఈ పరిస్థితి ఆవశ్యకతను గుర్తించిన గరుడవేగ, డాక్యుమెంటేషన్‌ను సులభతరం చేయడానికి, పూర్తి నియంత్రణ సమ్మతిని పునుద్ధరించడానికి తక్షణమే తన ఫలితంగా, కస్టమ్స్ క్లియరెన్స్, తుది డెలివరీలు సాధారణ సామర్థ్యంతో పనిచేయడంతో, షిప్పింగ్ సమయాలు ఇప్పుడు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ వేగవంతమైన చర్య సేవలో కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాట స్తుంది.'గరుడవేగలో, భారతీయ ప్రవాసుల అవసరాలే మా ప్రధాన ప్రాధాన్యతగా ఉంటాయి' అని గరుడవేగ %జజుూ% అన్నారు. 'కొత్త కస్టమ్స్ నిబంధనల వల్ల ఏర్పడిన ఇటీవలి సవాళ్లను పరిష్కరించడానికి మేము వేగంగా స్పందించాము. ఇప్పుడు కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని, పండుగ సీజన్‌లో పెరిగే షిప్‌మెంట్ వాల్యూమ్‌లను నిర్వహించడానికి మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని ధృవీకరించడానికి సంతోషిస్తున్నా ను.'అంతర్జాతీయ భాగస్వాములతో సమన్వయం చేసుకుంది.దీని ఫలితంగా, కస్టమ్స్ క్లియరెన్స్, తుది డెలివరీలు సాధారణ సామర్థ్యంతో పనిచేయడంతో, షిప్పింగ్ సమయాలు ఇప్పుడు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ వేగవంతమైన చర్య సేవలో కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాట స్తుంది.'గరుడవేగలో, భారతీయ ప్రవాసుల అవసరాలే మా ప్రధాన ప్రాధాన్యతగా ఉంటాయి' అని గరుడవేగ %జజుూ% అన్నారు. 'కొత్త కస్టమ్స్ నిబంధనల వల్ల ఏర్పడిన ఇటీవలి సవాళ్లను పరిష్కరించడానికి మేము వేగంగా స్పందించాము. ఇప్పుడు కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని, పండుగ సీజన్‌లో పెరిగే షిప్‌మెంట్ వాల్యూమ్‌లను నిర్వహించడానికి మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని ధృవీకరించడానికి సంతోషిస్తున్నా ను.'దీపావళి, ఇతర పండుగ సీజన్‌లు సమీపి స్తున్నందున.. గరుడవేగ పారదర్శకత, సమ్మతి, విశ్వసనీయతకు తన నిబద్ధతను మరోసారి తెలియజేస్తుంది. విదేశాలలో ఉన్న తమ ప్రియమైన వారికి బహుమతులు, ఆహార పదార్థాలు, వ్యక్తిగత వస్తువులను ధైర్యంగా పంపించడానికి ఈ సంస్థ కుటుంబాలకు నిరంతరం సహాయం అందిస్తోంది. సకాలంలో పండుగ డెలివరీ కోసం, ఈరోజే మీ షిప్‌మె ంట్లను బుక్ చేసుకోండి.గరుడవేగ ఒక ప్రముఖ అంతర్జాతీయ కొరియర్ మరియు కార్గో సంస్థ. ఫలితంగా, కస్టమ్స్ క్లియరెన్స్, తుది డెలివరీలు సాధారణ సామర్థ్యంతో పనిచేయడంతో, షిప్పింగ్ సమయాలు ఇప్పుడు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ వేగవంతమైన చర్య సేవలో కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాట స్తుంది.'గరుడవేగలో, భారతీయ ప్రవాసుల అవసరాలే మా ప్రధాన ప్రాధాన్యతగా ఉంటాయి' అని గరుడవేగ %జజుూ% అన్నారు. 'కొత్త కస్టమ్స్ నిబంధనల వల్ల ఏర్పడిన ఇటీవలి సవాళ్లను పరిష్కరించడానికి మేము వేగంగా స్పందించాము. ఇప్పుడు కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని, పండుగ సీజన్‌లో పెరిగే షిప్‌మెంట్ వాల్యూమ్‌లను నిర్వహించడానికి మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని ధృవీకరించడానికి సంతోషిస్తున్నా ను.'ఇది భారతదేశం నుండి ప్రపంచవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ దేశాలకు నమ్మకమైన, వేగవంతమైన షిప్పింగ్ సేవలను అందిస్తుంది. అద్భుతమైన కస్టమర్ సేవ, వ్యక్తిగత, వాణిజ్య షిప్‌మెంట్‌ల ప్రత్యేక నిర్వహణకు ఈ సంస్థ పేరుగాంచింది. ఆహార పదార్థాలు, మందుల నుండి బహుమతులు, ముఖ్యమైన వస్తువుల వరకు, గరుడవేగ కుటుంబాలు, సంస్థలు, కమ్యూనిటీలను ప్రపంచవ్యాప్తంగా కలుపుతూ అతుకులు లేని సరిహద్దు డెలివరీని నిర్ధారిస్తుంది.

# మోహిత్‌కు స్వర్ణం, వైశాలికి రజతం



జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్

భువనేశ్వర్: భువనేశ్వర్ వేదికగా జరుగుతున్న జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియ న్‌షిప్‌లో తెలంగాణ యువ అథ్లెట్లు అదరగొట్టారు. సోమవారం జరిగిన పురుషుల అండర్-20 3000మీటర్ల రేసును రాష్ట్ర యువ ప్లేయర్ 8:13:63 సెకన్లలో ముగించి పసిడి పతకంతో మెరిశాడు. ఇదే కేటగిరీలో ), రుతిక్‌వర్మ(మహారాష్ట్ర) రజత, కాంస్యాలు దక్కించుకున్నారు.మరోవైపు బాలికల అండర్-18 హెప్టాథ్లాన్ ఫైనల్లో బి.వైశాలి రజత పతకంతో మెరిసింది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన రేసులో ఏడు ఈవెంట్లలో వైశాలి అద్భుత ప్రదర్శన కనబరిచింది. తొలి రోజు జరిగిన నాలుగు ఈవెంట్లలో 2648 పాయింట్లు దక్కించుకున్న వైశాలి..మరో మూడు ఈవెంట్లలో 1829 పాయింట్లు ఖాతాలో వేసుకుని రెండో స్థానంలో నిలిచింది. నిరుపేద కుటంబానికి చెందిన వైశాలి..జాతీయ స్థాయిలో సత్తాచాటింది. ఇదే విభాగంలో సీమ, ముస్కాన్(హర్యానా) వరుసగా స్వర్ణ, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.

# మిత్రమండలి ఈవెంట్‌లో బన్నీవాసు వార్నింగ్ వెంట్రుక కూడా పీకలేరు అంటూ



మిత్ర మండలి ఈవెంట్లో బన్నీవాసు చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఎమోషనల్‌గా ఫైర్ అయ్యారు బన్నీవాసు. నన్ను తొక్కాలని చూసేవారు నా తల వెంట్రుకను కూడా పీకలేరు. తల వెంట్రుకను మాత్రమే చూపిసున్నానంటే అది నా సంస్కారం. వేరే వెంట్రుకలను కూడా చూపించగలను అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎప్పుడూ సౌమ్యంగా, లాజికల్‌గా స్టేట్‌మెంట్స్ ఇచ్చే బన్నీ వాసు ఉన్నట్టుండి వెంట్రుకలు పీకలేరు అంటూ పెద్ద పెద్ద డైలాగులు ఎందుకు మాట్లాడాల్సి వచ్చింది? ఆయన్ని అంత ఫైర్‌కి గురి చేసిన విషయం ఏంటని మాట్లాడుకుంటున్నారు సినీ జనాలు. అసలు ఏం జరిగిందంటే..సక్సెస్ ఫెయిల్యూర్‌లు జర్నీలో భాగం అంటూ మొదలుపెట్టి తనను తొక్కేయడానికి ట్రై చేస్తున్న వారి మీద ఫయర్ అయ్యారు. మిత్రమండలి ట్రైలర్ కింద 'ఎక్కడ నవ్వాలో చెప్పండ్రా' అనే కామెంట్‌ని ప్రస్తావించారు బన్నీ వాస్. సినిమా చూసిన వారికి నవ్వులు ఆగవు అని చెబుతూనే.. పాజిటివ్ యాటిట్యూడ్‌తో సాగాలని సలహా ఇచ్చారు. దీపావళికి విడుదలవుతున్న నాలుగు సినిమాలూ బావుండాలని అన్నారు. ఒక సినిమాను తొక్కేస్తే ఇంకో సినిమా ఆడుతుందనే భ్రమలు ఫెయిల్యూర్‌లు జర్నీలో పనికిరావని కౌంటర్ ఇచ్చారు.బన్నీ వాసుకు వ్యతిరేకంగా కుట్రలు చేసింది ఎవరు? అసలు బన్నీ వాసుకు వ్యతిరేకంగా ట్రోలింగ్ చేయించింది ఎవరు? విడుదలవుతున్న సిని మాల్లో ఆ అవసరం ఎవరికి ఉంది.? పదే పదే 'బ్రదర్' అంటూ బన్నీ వాసు ఎవరిని సంబో ధించారు? అనే చర్చ షురూ అయింది. పాజి టివ్ ఎనర్జీని నెగటివ్ ఎనర్జీగా మార్చుకుని పనిచేస్తున్న ట్రోలర్స్.. ఆ సదరు వ్యక్తుల దగ్గర ఎక్కువ డబ్బులు డిమాండ్ చేయాలన్న మాటలు కూడా

# రాశీఖన్నా సెట్స్‌లో నుంచి వెళ్లిపోయింది



సిద్దుజొన్నలగడ్డ హీరోగా నటిస్తోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా. నీరజ కోన డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీనిధి శెట్టి, రాశీఖన్నా ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేయగా నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిందిఈ మూవీ గురించి ప్రమోషనల్ ఈవెంట్‌లో ఆసక్తికర విషయం షేర్ చేసుకున్నాడు సిద్దు జొన్నలగడ్డ.తెలుసు కదా సినిమాలో ఎలాంటి కిస్ సీన్లు లేవన్నాడు సిద్దు జొన్నలగడ్డ. డైరెక్టర్ నీరజకోన తనకు స్క్రిప్ట్ వినిపించినప్పుడు.. ఈ సినిమాలో ఎలాంటి ముద్దు సన్నివేశాలను పెట్టొద్దని ఆమెకు సలహా ఇచ్చానన్నాడు. అయితే మూవీలో ఎలాంటి కిస్ సీన్లు లేనప్పటికీ ప్రీ ఇంటర్వెల్ సీన్ అలాంటి ఫీలింగ్‌నే కలగిస్తుందని.. మేం కథానుగుణంగా సినిమాలో భౌతిక (శారీరక) సాన్నిహిత్యం కున్నట్టు చెప్పాడు సిద్దు.ఇందులో నేను రాడికల్ క్యారెక్టర్ (సామాజిక మార్పు కోరుకునే వ్యక్తి ) పోషించా. లీడ్ హీరో క్యారెక్టర్ వల్ల రాశీఖన్నా క్లైమాక్స్ షూట్ చేసేందుకు నో చెప్పింది. నా పాత్ర చాలా రాడికల్‌గా ఉంటుంది.. క్లైమాక్స్ సీన్‌ను షూట్ చేస్తున్నప్పుడు రాశీఖన్నా సెట్స్‌లో నుంచి వెళ్లిపోయింది. షూటింగ్ సుమారు 30-45 నిమిషాలపాటు ఆపేశాం. నిజజీవితంలో ఒక పాత్ర అలా ఎలా మాట్లాడుతుంది. తనకు ఒకవేళ అలాంటి బాయ్ ఫ్రెండ్ ఉంటే చంపేదాన్ని అని చెప్పింది. నువ్వు అంజలి పాత్రలో మాత్రమే నటిస్తున్నావు.. రాశీఖన్నా కాదు.. అని చెప్పానన్నాడు సిద్దు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ఏం అందాంరా బాబు..! అందంతో గత్తర లేపిన విష్ణు ప్రియా



బుల్లితెరపై చాలా మంది యాంకర్స్ గా మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలాంటి వారిలో విష్ణు ప్రియా ఒకరు. ఈ అమ్మడు తన చలాకీ మాటలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత రాను రాను తన అందాలతో కురాళ్లను కట్టిపడేసింది.కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది.బుల్లితెరపై చాలా మంది యాంకర్స్ గా మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలాంటి వారిలో విష్ణు ప్రియా ఒకరు. ఈ అమ్మడు తన చలాకీ మాటలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత రాను రాను తన అందాలతో కురాళ్లను కట్టిపడేసింది.బుల్లితెరపై చాలా మంది యాంకర్స్ గా మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలాంటి వారిలో విష్ణు ప్రియా ఒకరు. ఈ అమ్మడు తన చలాకీ మాటలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత రాను రాను తన అందాలతో కురాళ్లను కట్టిపడేసింది.కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది విష్ణు ప్రియా.. ఆతర్వాత యాంకరింగ్ వైపు వచ్చింది. సుడిగాలి సుధీర్ తో కలిసి పోవే పోరా అనే షో చేసింది విష్ణు ప్రియా. ఈ షో ద్వారా ఈ అమ్మడుకి మంచి క్రేజ్ వచ్చింది.కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది విష్ణు ప్రియా.. ఆతర్వాత యాంకరింగ్ వైపు వచ్చింది. సుడిగాలి సుధీర్ తో కలిసి పోవే పోరా అనే షో చేసింది విష్ణు ప్రియా. ఈ షో ద్వారా ఈ అమ్మడుకి మంచి క్రేజ్ వచ్చింది.ఆతర్వాత కొన్ని టీవీ షోల్లో కనిపించింది. అలాగే ఒకటిరెండు ప్రైవేట్ సాంగ్స్ లోనూ మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తన అందాలతో మతిపోగొడుతోంది. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తోంది.ఆతర్వాత కొన్ని టీవీ షోల్లో కనిపించింది. అలాగే ఒకటిరెండు ప్రైవేట్ సాంగ్స్ లోనూ మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తన అందాలతో మతిపోగొడుతోంది. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తోంది.సోషల్ మీడియాలో విష్ణు ప్రియకు మంచి క్రేజ్ ఉంది. ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా గట్టిగానే ఉంది. ఇప్పుడు ఆ క్రేజ్ తోనే బిగ్ బాస్ సీజన్ 8 లోకి అడుగు పెట్టింది. బిగ్ బాస్ హౌస్ లో తన గేమ్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత ఈ బ్యూటీ సోషల్ మీడియాతో అలరిస్తుంది.సోషల్ మీడియాలో విష్ణు ప్రియకు మంచి క్రేజ్ ఉంది. ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా గట్టిగానే ఉంది. ఇప్పుడు ఆ క్రేజ్ తోనే బిగ్ బాస్ సీజన్ 8 లోకి అడుగు పెట్టింది. బిగ్ బాస్ హౌస్ లో తన గేమ్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత ఈ బ్యూటీ సోషల్ మీడియాతో అలరిస్తుంది.రెగ్యులర్ గా గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ మెప్పిస్తుంది. తాజాగా ఈ అమ్మడు కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంది. నెటిజన్స్ ఈ అమ్మడి ఫోటోలకు కొంటె కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలకు కుర్రాళ్ళు ఫిదా అవ్వాల్సిందే.రెగ్యులర్ గా గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ మెప్పిస్తుంది. తాజాగా ఈ అమ్మడు కొన్ని క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంది. నెటిజన్స్ ఈ అమ్మడి ఫోటోలకు కొంటె కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలకు కుర్రాళ్ళు ఫిదా అవ్వాల్సిందే..

# ఎంత ముద్దుగా ఉందో మావ సిమ్రాన్ చౌదరి కళ్లులోనే ఏదో మాయ ఉంది



చాలా మంది హీరోయిన్స్ ఒకే ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకుంటారు అలాంటి వారిలో సిమ్రాన్ చౌదరి ఒకరు. 'ఈ నగరానికి ఏమైంది?' సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది సిమ్రాన్ చౌదరి. తొలి సినిమాతోనే తన అందం అభినయంతో ఆకట్టుకుంది ఈ భామ.చాలా మంది హీరోయిన్స్ ఒకే ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకుంటారు అలాంటి వారిలో సిమ్రాన్ చౌదరి ఒకరు. 'ఈ నగరానికి ఏమైంది?' సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది సిమ్రాన్ చౌదరి. తొలి సినిమాతోనే తన అందం అభినయంతో ఆకట్టుకుంది ఈ భామ.చాలా మంది హీరోయిన్స్ ఒకే ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకుంటారు అలాంటి వారిలో సిమ్రాన్ చౌదరి ఒకరు. 'ఈ నగరానికి ఏమైంది?' సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది సిమ్రాన్ చౌదరి. తొలి సినిమాతోనే తన అందం అభినయంతో ఆకట్టుకుంది ఈ భామఈ నగరానికి ఏమైంది సినిమా హిట్ అయినప్పటికీ సిమ్రాన్ చౌదరికి ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రాలేదు. దాంతో అంతగా క్రేజ్ కూడా తెచ్చుకోలేకపోయింది ఈ ముద్దుగుమ్మ. విశ్వక్ సేన్ సరసన నటించిన సిమ్రాన్ చౌదరి నటన పరంగా, అందం పరంగా మెప్పించింది. హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకుంది.ఈ నగరానికి ఏమైంది సినిమా హిట్ అయినప్పటికీ సిమ్రాన్ చౌదరికి ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రాలేదు. దాంతో అంతగా క్రేజ్ కూడా తెచ్చుకోలేకపోయింది ఈ ముద్దుగుమ్మ. విశ్వక్ సేన్ సరసన నటించిన సిమ్రాన్ చౌదరి నటన పరంగా, అందం పరంగా మెప్పించింది. హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకుంది.ఇక చేసిన ఒకటి రెండు సినిమాలు కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ఇప్పటి వరకు ఆరు చిత్రాల్లో నటించిన సిమ్రాన్ చౌదరికి 'ఈ నగరానికి ఏమైంది' సినిమానే గుర్తింపు తెచ్చిపెట్టింది.ఇక చేసిన ఒకటి రెండు సినిమాలు కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ఇప్పటి వరకు ఆరు చిత్రాల్లో నటించిన సిమ్రాన్ చౌదరికి 'ఈ నగరానికి ఏమైంది' సినిమానే గుర్తింపు తెచ్చిపెట్టింది.ఇక పోతే సిమ్రాన్ సోషల్ మీడియాలో అందాల జాతర చేస్తోంది. తాజాగా ఈ బ్యూటీ పంచుకున్న పిక్స్ స్టన్నింగ్ గా ఉన్నాయి. నెట్టింట ఈ ఫోటోలు వైరల్ గా మారాయి. దాంతో ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ఇక పోతే సిమ్రాన్ సోషల్ మీడియాలో అందాల జాతర చేస్తోంది. తాజాగా ఈ బ్యూటీ పంచుకున్న పిక్స్ స్టన్నింగ్ గా ఉన్నాయి. నెట్టింట ఈ ఫోటోలు వైరల్ గా మారాయి. దాంతో ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ రెగ్యులర్ గా తన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా అదిరిపోయే ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట సెగలు రేపుతున్నాయి.సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ రెగ్యులర్ గా తన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా అదిరిపోయే ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట సెగలు రేపుతున్నాయి.

# బంగారంలా మెరిసిపోతున్న మానుషి అందంతో ఆగం చేస్తుందిగా

మిస్ వరల్డ్ కిరీటాన్ని అందుకొని, చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మానుషి చిల్లర్. ఈ బ్యూటీ అందం గురించి ఎంత చెప్పినా తక్కువే, తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ గోల్డెన్ కలర్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆగం చేస్తుంది.ఈ అమ్మడు అందానికి బ్రహ్మదేవుడే ఫిదా అయిపోతాడేమో అంతలా తన గ్లామర్‌తో కుర్రకారు మనసు దోచేస్తుంది బ్యూటీ మానుషి చిల్లర్, ఈ అమ్మడు గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. మిస్ వరల్డ్ కిరీటాన్ని అందుకొని, నటనపై ఉన్న ఇంట్రస్ట్‌తో చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టిందిఈ అమ్మడు అందానికి బ్రహ్మదేవుడే ఫిదా అయిపోతాడేమో అంతలా తన గ్లామర్‌తో కుర్రకారు మనసు దోచేస్తుంది బ్యూటీ మానుషి చిల్లర్, ఈ అమ్మడు గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. మిస్ వరల్డ్ కిరీటాన్ని అందుకొని, నటనపై ఉన్న ఇంట్రస్ట్‌తో చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది.బాలీవుడ్ సామ్రాట్ మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. కానీ మూవీ మాత్రం హిట్ అందుకోలేక పోయింది. అయినా కూడా ఈ బ్యూటీకి వరసగా ఆఫర్స్ రావడం జరిగింది. వచ్చిన ప్రతి అవకాశాన్ని వదులు కూకుండా సినిమాలు చేసింది.బాలీవుడ్ సామ్రాట్ మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. కానీ మూవీ మాత్రం హిట్ అందుకోలేకపోయింది. అయినా కూడా ఈ బ్యూటీకి వరసగా ఆఫర్స్ రావడం జరిగింది. వచ్చిన ప్రతి అవకాశాన్ని వదులు కూకుండా సినిమాలు చేసింది.కానీ ఒక్క సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకోలేదు. దీంతో మెల్లి



మెల్లిగా ఈ బ్యూటీ గ్రాఫ్ పడిపోయిది. ఇక తెలుగులో వరుణ్ తేజ సరసన ఆపరేషన్ వాలెంటైన్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. .బాలీవుడ్ సామ్రాట్ మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. కానీ మూవీ మాత్రం హిట్ అందుకోలేక పోయింది. అయినా కూడా ఈ బ్యూటీకి వరసగా ఆఫర్స్ రావడం జరిగింది. వచ్చిన ప్రతి అవకాశాన్ని వదులు కూకుండా సినిమాలు చేసింది.బాలీవుడ్ సామ్రాట్ మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. కానీ మూవీ మాత్రం హిట్ అందుకోలేకపోయింది.కానీ ఈ మూవీ కూడా అంతగా హిట్ అవ్వకపోవడంతో ఈ అమ్మడు తెలుగు అభిమానుల మనసుదోచుకోలేకపోయింది.కానీ ఒక్క సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకోలేదు. దీంతో మెల్లి మెల్లిగా ఈ బ్యూటీ గ్రాఫ్ పడిపోయిది. ఇక తెలుగులో వరుణ్ తేజ సరసన ఆపరేషన్ వాలెంటైన్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ మూవీ కూడా అంతగా హిట్ అవ్వకపోవడంతో ఈ అమ్మడు తెలుగు అభిమానుల మనసుదోచుకోలేకపోయింది.ఇక ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పలు సినిమాల్లో నటిస్తూ, మంచి హిట్ కోసం ఎదురు చూస్తుంది. కానీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదని టాక్ ఇక ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పలు సినిమాల్లో నటిస్తూ, మంచి హిట్ కోసం ఎదురు చూస్తుంది. కానీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదని టాక్ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటే ఈ బ్యూటీ, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా గోల్డ్ కలర్ డ్రెస్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయిఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటే ఈ బ్యూటీ, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా గోల్డ్ కలర్ డ్రెస్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ళ్లులోనే ఏదో మాయ ఉంది.



# యువ హీరో ప్లాన్ చేసిన రవితేజ బయోపిక్

సినిమా రంగంలో గత కొన్నేళ్లుగా బయోపిక్‌లు ట్రెండ్‌గా మారాయి. ప్రముఖుల జీవిత కథలను తెరపై చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు దర్శకులు. 'మహానటి' సావిత్రి బయోపిక్‌తో దర్శకుడు నాగ్ అశ్విన్ బ్లాక్‌బస్టర్ హిట్ సాధించిన తర్వాత తెలుగులో పలు బయోపిక్‌లు వచ్చినా, అవి ఆ స్థాయిలో విజయం సాధించలేదు. అయితే ఈ టాపిక్ మళ్లీ చర్చల్లోకి రావడానికి కారణం యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ . తాజాగా తన సినిమా 'తెలుసు కదా' ప్రమోషన్స్‌లో భాగంగా సిద్ధు, మాస్ మహారాజ రవితేజ తో ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవితేజపై తన అభిమానాన్ని వ్యక్తం చేశారు.ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా అసిస్టెంట్ డైరెక్టర్‌గా మొదలై, చిన్న పాత్రల నుంచి హీరోగా ఎదిగిన రవితేజ గారి జర్నీ నాకు చాలా ఇన్‌స్పైరింగ్‌గా అనిపించింది. అందుకే ఆయన బయోపిక్ చేయాలని ఒకప్పుడు సీరియస్‌గా ప్లాన్ చేశాను అని సిద్ధు తెలిపారు. తన సినిమా 'కృష్ణ అండ్ హీజ్ లీలా' తర్వాత రవితేజ బయోపిక్ స్క్రిప్ట్‌పై కొంతకాలం పని చేశానని, కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్‌ను ఆపివేశానని చెప్పారు. సిద్ధు మాటలు విన్న రవితేజ కూడా బయోపిక్‌లపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మన దగ్గర బయోపిక్‌లు ఎక్కువగా పాజిటివ్ కోణంలోనే చూపిస్తారు. కానీ ఒక మనిషి జీవితాన్ని నిజంగా చూపాలంటే, అతనిలోని నెగెటివ్ సైడ్‌ను కూడా చూపించాలి. అప్పుడు మాత్రమే అది రియల్‌గా అనిపిస్తుంది అని రవితేజ అన్నారు.అంతేకాక, తాను కూడా ఒక నటుడి బయోపిక్ తీసే ఆలోచనలో ఉన్నానని చెప్పినా, ఆ నటుడు ఎవరో మాత్రం రహస్యంగా ఉంచారు రవితేజ. ఇకపోతే ఈ ఇద్దరు నటుల తాజా సినిమాలు ఈ నెలలోనే థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'తెలుసు కదా' అక్టోబర్ 17న విడుదల కానుంది. నీరజ కోన దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటించారు. మరోవైపు రవితేజ నటించిన 'మాస్ జాతర' అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794